



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ






| విజయవాడ | సంపుటి : 25 | సంచిక : 74 | ది. 20-6-2026 | శనివారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 25 | Issue No : 74 | Date : 20-6-2026 | Saturday | Pages : 8 | Rs.1/- |


# అన్నదాతల ఖాతాల్లోకి సుఖీభవ నిధులు

● 2026-27 ఆర్థిక సంవత్సరంలో తొలివిడత నిధులు జమ చేయనున్న ప్రభుత్వం ● అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ ద్వారా ఈ ఏడాది తొలి విడతగా రూ.3,125 కోట్ల పంపిణీ ● 46.85 లక్షల రైతు కుటుంబాలకు కలగనున్న లబ్ధి ● చిలకలూరిపేట నియోజకవర్గం లింగంగుంట్ల నుంచి శనివారం నిధులు విడుదల చేయనున్న సీఎం




**అమరావతి,జూన్ 19 (వార్తాప్రభ) :** అన్నదాత సుఖీభవ--పీఎం కిసాన్ పథకం కింద 2026--27 సంవత్సరానికి సంబంధించిన తొలివిడత సాయాన్ని ప్రభుత్వం శనివారం విడుదల చేయనుంది. రైతులకు పెట్టుబడి భారం తగ్గించి, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోంది. పల్నాడు జిల్లా చిలకలూరిపేట మండలం లింగంగుంట్ల గ్రామం నుంచి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నదాత సుఖీభవ నిధులను విడుదల చేయనున్నారు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా 46,85,838 రైతు కుటుంబాలకు లబ్ధి చేకూరనుంది. వీరిలో 45,69,817 మంది భూ యజమాని రైతులు కాగా, 1,16,021 మంది అటవీ హక్కుల చట్టం కింద సాగు చేస్తోన్న RoFR రైతు కుటుంబాలు ఉన్నాయి. రూ.3,125.47 కోట్లను రేపు రైతుల ఖాతాల్లో జమ చేయనున్నారు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వ వాటా రూ.2,342.92 కోట్లు కాగా... కేంద్ర ప్రభుత్వ వాటా రూ.782.55 కోట్లుగా ఉంది. గతేడాది ఈ పథకానికి రూ.8,985.41 కోట్లు ప్రభుత్వం పంపిణీ చేసింది. ఇందులో రాష్ట్ర ప్రభుత్వ వాటా రూ.6,560.18 కోట్లు కాగా, కేంద్ర ప్రభుత్వ వాటా రూ.2425.23 కోట్లు. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా అమలవుతోన్న ఈ పథకంతో అర్హత కలిగిన ప్రతి రైతు కుటుంబానికి ఏడాదికి రూ.20 వేల ఆర్థిక సహాయం అందిస్తోంది. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం రూ.14 వేలు, కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ పథకం కింద రూ.6 వేలు సమకూరుస్తోంది. ఈ మొత్తాన్ని మూడు విడతల్లో రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జమ చేస్తున్నారు. ఈ ఏడాది తొలి విడతలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం రూ.5 వేలు, పీఎం కిసాన్ కింద కేంద్రం రూ.2 వేలు కలిపి ఒక్కో రైతు ఖాతాలో రూ.7 వేలు జమ చేయనున్నాయి.

**ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన ఇలా...** అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ కార్యక్రమంలో పాల్గొనేందుకు సీఎం చంద్రబాబు పల్నాడు జిల్లా చిలకలూరిపేటలో పర్యటించనున్నారు. శనివారం ఉదయం 11.55 గంటలకు అమరావతి నుంచి బయలుదేరి మధ్యాహ్నం 12.15 గంటలకు చిలకలూరిపేట మండలం లింగంగుంట్ల గ్రామానికి చేరుకుంటారు. మధ్యాహ్నం 12.30 గంటలకు లింగంగుంట్ల గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి సౌకర్యాలను పరిశీలిస్తారు. అనంతరం 12.50 గంటల నుంచి 1.20 గంటల వరకు రైతులతో ముఖాముఖి అవుతారు. 2.15 గంటల నుంచి 3.45 గంటల వరకు పార్టీ కార్యకర్తలతో సమావేశం అవుతారు. సాయంత్రం 3.50 గంటలకు ప్రజావేదిక సభలో ప్రసంగిస్తారు. సాయంత్రం 6 గంటలకు లింగంగుంట్ల నుంచి బయలుదేరి రాత్రి 6.20 గంటలకు క్యాంప్ కార్యాలయానికి చేరుకుంటారు.

# ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికాభివృద్ధికి సహకరించండి

● ప్రముఖ పారిశ్రామికవేత్తలతో మంత్రి నారా లోకేష్ భేటీ



**కోల్‌కత్తా,జూన్ 19 (వార్తాప్రభ) :** వీసా స్టీల్ వైస్ చైర్మన్ & మేనేజింగ్ డైరక్టర్ విశాల్ అగర్వాల్, ఇమామీ గ్రూప్ డైరక్టర్ ఆదిత్య అగర్వాల్, శ్రీ సిమెంట్స్ వైస్ చైర్మన్ ప్రశాంత్ బంగూర్‌లతో విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ కోల్‌కతాలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వం లో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన విప్లవాత్మక సంస్కరణలు, విధానాలను మంత్రి ప్రశంసించారు. ఆంధ్రప్రదేశ్ లో పారిశ్రామికాభివృద్ధి, పెట్టుబడుల ఆకర్షణ, ఉపాధి కల్పనకు వ్యూహాత్మకంగా సంస్కరణలను అమలుచేస్తున్న తీరును వివరించారు. తూర్పు తీర ప్రాంతంలో కీలక ఆర్థిక భాగస్వామిగా ఆంధ్రప్రదేశ్ పోషిస్తున్న పాత్రను ప్రస్తావించారు. విస్తారమైన తీరప్రాంతం, ప్రపంచ స్థాయి ఓడరేవులు, మెరుగుపడుతున్న లాజిస్టిక్స్, భూమి, విద్యుత్ లభ్యత, ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ పాలసీలు ఏపీలో సానుకూల అంశాలుగా పేర్కొన్నారు. భారతదేశంలో ఇండస్ట్రియల్, మ్యానుఫ్యాక్చరింగ్ హబ్ గా ఆంధ్రప్రదేశ్ ను తీర్చిదిద్దాలన్నది తమ లక్ష్యంగా మంత్రి లోకేష్ చెప్పారు. దేశంలోనే అతిపెద్ద పారిశ్రామిక పెట్టుబడులలో ఒకటైన 'ఆర్సెలర్ మిట్టల్ నిప్పాన్ స్టీల్' (ArcelorMittal Nippon Steel) ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్ పనులు ఇప్పటికే అనకాపల్లి సమీపంలో ప్రారంభమయ్యాయని తెలిపారు. దీనిద్వారా రాష్ట్రం ఉక్కు పరిశ్రమకు ఒక ప్రధాన కేంద్రంగా వేగంగా ఎదుగుతుందని చెప్పారు. ఈ సందర్భంగా పారిశ్రామికవేత్తలు జాతీయ ఆర్థిక ధోరణులు, మౌలిక సదుపాయాల అభివృద్ధి, తయారీ రంగ పోటీతత్వం, పరిశ్రమ-ప్రభుత్వ సహకారాన్ని మరింతగా పెంపొందించే అవకాశాలపై తమ అభిప్రాయాలను పంచుకున్నారు. పెట్టుబడులను సులభతరం చేయడం, పారిశ్రామిక వృద్ధిని ప్రోత్సహించడంలోనూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనుసరిస్తున్న చురుకైన విధానాన్ని వారు అభినందించారు. రాష్ట్రాభివృద్ధిలో ప్రముఖ పారిశ్రామికవేత్తలు భాగం కావాలని విజ్ఞప్తి చేశారు.

## స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రపై సమీక్షలో సీఎం చంద్రబాబు

**అమరావతి, జూన్ 19 (వార్తాప్రభ) :** కాలుష్యం తగ్గించడం.. స్వచ్ఛతను పెంచడం... వ్యర్థాలను సద్వినియోగం చేసుకుని సర్క్యులర్ ఎకానమీ దిశగా అడుగులు వేయడం అనే అంశాలు నిరంతర ప్రక్రియగా ఉండాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. శుక్రవారం క్యాంప్ కార్యాలయంలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రలో భాగంగా చేపట్టే వివిధ కార్యక్రమాలు.. పనులపై సీఎం సమీక్షించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కాలుష్యాన్ని తగ్గించేందుకు.. స్వచ్ఛత పాటించేందుకు పెద్ద పీట వేసిందన్నారు. ప్రతీ నెల మూడో శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని... ప్రజల్లో స్వచ్ఛతపై అవగాహన పెంచుతున్నామన్నారు. నెట్ జీరో, సర్క్యులర్ ఎకానమీ వంటి అంశాలపై దృష్టి సారించామని... దీంట్లో భాగంగా ప్రభుత్వ కార్యాలయాలు, హాస్టళ్లు, స్కూళ్లు, అంగన్ వాడీ వంటి కేంద్రాల్లో ఈ అంశాలకు పెద్ద పీట వేస్తున్నామని సీఎం చెప్పారు. కాలుష్యం తగ్గించడంతోపాటు.. ఖర్చులను కూడా తగ్గించుకునేలా అన్ని అంగన్ వాడీ కేంద్రాల్లో ఇండక్షన్ స్టవ్ లు ఇస్తున్నామని... ఇప్పటికే మొదటి దశలో పట్టణ ప్రాంతాల్లో 11,400 ఇండక్షన్ స్టవ్ లను పంపిణీ చేశామని సీఎం చెప్పారు.

## లక్ష్యాన్ని మించి అదనంగా 1,56,555 యోగాంధ్ర రిజిస్ట్రేషన్లు

● 1,04,93,947కు గాను 1,06,50,502 రిజిస్ట్రేషన్ల నమోదు

● 23 జిల్లాల్లో వంద శాతం దాటిన రిజిస్ట్రేషన్లు

● రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ వెల్లడి




**అమరావతి, జూన్ 19 (వార్తాప్రభ) :** యోగాంధ్ర-2026 రిజిస్ట్రేషన్లు లక్ష్యానికి మించి నమోదు అయ్యాయి. 1,04,93,947 లక్ష్యం కాగా శుక్రవారం సాయంత్రం నాటికి 1,06,50,502 రిజిస్ట్రేషన్లు జరిగాయి. 28కి 23 జిల్లాల్లో నూరు శాతానికి మించి రిజిస్ట్రేషన్లు జరిగినట్లు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ నేడు ఒక ప్రకటనలో వెల్లడించారు. తూర్పుగోదావరి, ఎన్టీఆర్, పల్నాడు, నెల్లూరు, కడప జిల్లాలు పౌరుల రిజిస్ట్రేషన్ లో 100% నమోదుకు చేరువలో ఉన్నాయని ఆయుష్ డైరెక్టర్ రోణంకి గోపాలకృష్ణ వెల్లడించారు. ఈ నెల 21న రాష్ట్రంలోని 28 జిల్లాల్లో జరిగే యోగాసన కార్యక్రమాల్లో 1,04,93,947 మందిని భాగస్వాములను చేయడాన్ని జిల్లాల్లోని జనభా ప్రాతిపదికన లక్ష్యాన్ని ప్రభుత్వం జిల్లాల అధికారులకు లక్ష్యాలను నిర్దేశించింది దీనికి అనుగుణంగా యోగాంధ్ర పోర్టల్ ద్వారా రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయి.




## మహిళా రిజర్వేషన్ బిల్లులో బీసీ మహిళలకు సబ్ కోటా చేర్చండి

**-అఖిల భారత యాదవ మహాసభ వినతి**



**తిరుపతి,జూన్ 19 (వార్తాప్రభ) :** స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ రిజర్వేషన్ కోటాకు సంబంధించి ఏపీ ప్రభుత్వం విశ్రాంత ఐఏఎస్ అధికారి రాజీవ్ మిశ్రా అధ్యక్షతన ఏర్పాటు చేసిన డెడికేటెడ్ కమిషన్ శుక్రవారం తిరుపతి వచ్చింది. ఈ సందర్భంగా కలెక్టరేట్ లో నిర్వహించిన సమావేశంలో పాల్గొని, ఓబీసీలకు స్థానిక సంస్థలతో పాటు చట్టసభలలో జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని, మహిళా రిజర్వేషన్ బిల్లులో బీసీ మహిళలకు సబ్ కోట చేర్చాలని అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షురాలు మహేశ్వరి యాదవ్ డిమాండ్ చేస్తూ వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఓబిసి మహాజన ఫ్రంట్ జనరల్ సెక్రటరీ డాక్టర్ ఉమాపతి యాదవ్, విశ్వధర్మపీఠం జనరల్ సెక్రటరీ డాక్టర్ విశ్వ ప్రకాష్ లు పాల్గొని కమిషన్ ముందు పలు బి.సి. సమస్యలను వివరించారు.

# రాష్ట్రంలో తీవ్ర సంక్షోభంలో రైతులు రైతుల సమస్యలపై 30న చలో విజయవాడ

**● నాడు డోర్ డెలివరీ నేడు బాడీ అదృశ్యం ● ఈ రెండేళ్లలో ఏమి సాధించారని విజయోత్సవ సభలు ● బీచ్ లో బార్లు పెట్టి కుటుంబ ఆహ్లాదకరన్నీ పాడు చేయకండి ● సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తాటిపాక మధు**




**కాకినాడ,జూన్ 19 (వార్తాప్రభ) :** గత రెండేళ్లగా మన రాష్ట్రంలో రైతాంగం తీవ్ర సంక్షోభంలో కొట్టుమిట్టాడుతుందని ముఖ్యంగా కౌలు రైతుల పరిస్థితి వర్ణాతీతంగా ఉందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తాటిపాక మధు స్పష్టం చేశారు శుక్రవారం సిపిఐ కాకినాడ జిల్లా సమితి సమావేశాలు సందర్భంగా ఆయన పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంటలకు కనీస మద్దతు ధర లేక సిండికేట్ మార్కెట్ మాయాజాలంతో రైతులు విల విల లాడుతున్నారని ఆయన పేర్కొన్నారు అప్పులు చేసి అన్నదాతలు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని మధు ఆవేదన వ్యక్తం చేశారు కనీసం ఏ ఒక్క కౌలు రైతుకు ఏ ఒక్క బ్యాంకు వ్యవసాయ ఉద్యాన పథకాలు ఇవ్వడం లేదని మధు విమర్శించారు గత ఎన్నికల ముందు డాక్టర్ ఎమ్మెస్ స్వామినాథన్ సిఫార్సులను అమలు చేస్తామని చెప్పి ఇప్పటివరకు అమలకు నోచుకోలేదని ఆయన మోడీపై విమర్శలు చేశారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాదిరిగా మన రాష్ట్రములో రూ రెండు లక్షల వరకు పంట రుణాలు మాఫీ చేసి ఆత్మహత్యలనుంచి రైతాంగాన్ని కాపాడాలని మధు కోరారు యుద్ధం నేపథ్యంలో ఇటీవల పెరిగిన ఎరువులు పురుగు మందులు విత్తనాలు పెట్రోల్ డీజిల్ వ్యవసాయ యంత్ర పరికరాలు ధరలు వెంటనే తగ్గించాలని మధు డిమాండ్ చేశారు ఆక్వా రైతులకు రొయ్యల ఫీడ్ సీడ్ మెడిసిన్ ధరలను తగ్గించాలని జూన్ నాన్ జోన్ పరిమితులు లేకుండా ఆక్వా రైతులకు యూనిట్ విద్యుత్తును రూపాయి 50 పైసలకే అందించాలని రొయ్యలకు మద్దతు ధర ప్రకటించాలని మధు డిమాండ్ చేశారు సాగునీటి ప్రాజెక్టుల కాలవల నిర్మాణం చేపట్టాలని చెరువుల ఆక్రమణ తొలగించి కట్టలను బయోపితం చేయాలని మధు డిమాండ్ చేశారు పాలకుల కళ్ళు తెరిపించడానికి మన హక్కులు సాధించడానికి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రైతులు ఈ నెల 30న ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కౌలు రైతు సంఘం చేస్తున్న చలో విజయవాడ కార్యక్రమానికి సిపిఐ సంపూర్ణ మద్దతు ఇస్తుందని మధు ప్రకటించారు కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా ప్రతి జిల్లాలో విజయోత్సవ సభలు నిర్వహిస్తున్నారని ఈ రెండు ఏళ్లలో ప్రజలకు ఏం చేశారో బహిరంగంగా చెప్పాలని పేర్కొన్నారు పెన్షన్ జీతాలు ఇవ్వడం ఇవన్నీ ప్రతి ప్రభుత్వం చేస్తుందని ఈ రెండేళ్లలో చంద్రబాబు నాయుడు ఒక ప్రాజెక్టు పూర్తి చేశారా ఒక్క ప్రభుత్వ కళాశాల నిర్మించారా ఒక్క ప్రభుత్వ సంస్థలు నిర్మాణం చేశారా విశాఖపట్నం ఉక్కు పరిశ్రమను పరిరక్షించారా కడప స్టీల్ ఫ్యాక్టరీ తీసుకొచ్చారా సాగునీటి ప్రాజెక్టులు కట్టారా ?నిరంతరం పనిచేసే కార్మికుల జీతాలు రూపాయి అయినా పెంచారా అని ప్రశ్నించారు పేదలకు ఇస్తామన్న ఇంటి స్థలాలు ఇచ్చారా ప్రైవేట్ ప్రైవేట్ విద్యాసంస్థలు అధిక ఫీజులతో తల్లిదండ్రులని దోచుకుంటుంటే ఎక్కడైనా అరికట్టరా నిరోధ్యగ భృతి ఇచ్చారా అని ప్రశ్నించారు నాడు డోర్ డెలివరీ నేడు సాయి కృష్ణ బాడీ అదృశ్యం అయ్యింది అని అన్నారు రాష్ట్రం లో అరాచక పాలన సాగుతుందని అన్నారు హామీలు అమలు చేయక పొగ మరల బీచ్ లో మద్యం దుకాణాలు తీరుస్తారా సిగ్గుందా మీకు అని మధు దుయ్యబట్టారు మీరే బార్లు పెడతారు మరలా బయట తాగి రోడ్డు మీద తిరిగితే మరల మీరే కేసులు పెడతారు తాగమనేది మీరే మా దగ్గర డబ్బులు దొబ్బేది మీరే ఇది ఎక్కడ అన్యాయం అని మధు ప్రశ్నించారు ఇవన్నీ సమస్యలపై జిల్లా సమితిలో చర్చించి భవిష్యత్తు కార్యాచరణ ముందుకు తీసుకెళ్లి ప్రజా ఉద్యమాలు నిర్మిస్తామని ప్రజలకు అండగా ఉంటామని తాటిపాక మధు తెలిపారు ఇంకా ఈ విలేకరుల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కే బోడకొండ జిల్లా సహాయ కార్యదర్శి తోకల ప్రసాద్ జిల్లా కార్యవర్గ సభ్యులు పి సత్యనారాయణ , శాఖ రామకృష్ణ ఏ భవాని బొబ్బిలి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## బంగారు పతకాలు సాధించారు



**నూజివీడు,జూన్ 19 (వార్తాప్రభ) :** ఏలూరు జిల్లా నూజివీడు పట్టణం లో తల్లాప్రగడ వెంకట కుమార్ కుటుంబం గత మూడు తరాలుగా యోగా నేర్పిస్తూ యోగాసనాలు వేస్తూ జాతీయ, అంతర్జాతీయ స్థాయి యోగా పోటీల్లో పాల్గొని చక్కటి ఆసనాలు వేసి ఎన్నో పథకాలు సాధించారు. ఈనెల జూన్ 7, 8,9 నేపాల్ దేశంలోని పోక్రాసిటీలో జరిగిన ఇంటర్నేషనల్ యూత్ గేమ్స్ 2026 లో యోగాసనాలు వేయడంలో బంగారు పథకాన్ని సాధించారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏలూరు జిల్లా నూజివీడు కు చెందిన విద్యార్థులు అండర్ 30 లో యోగాసనాలు వేయడంలో తల్లాప్రగడ సాయి ప్రసన్న లక్ష్మీ బంగారు పతకం సాధించగా,మరో విద్యార్థి అండర్ 18 లో ముడుంబై వి ఎల్ బి ఆర్ భావన బంగారు పతకం సాధించగా మరో చిన్నారిని చేస్తున్న ఆసనాలు చూసి అక్కడ ఉన్నటువంటి అసోసియేషన్ సభ్యులు నాలుగు సంవత్సరాల వయసున్న చిన్నారి రెడ్డి యోగేశ్వరి శ్రీ అనగా తో యోగాసనాలు డేమో వేయించి ఆమె కూడా ఓ పథకాన్ని ఇచ్చి సత్కరించారు. ఏది ఏమైనప్పటికీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నేపాల్ నుండి రెండు బంగారు పతకాలు సాధించారు.మూడో తరానికి చెందిన చిన్నారి మరిన్ని పథకాలు సాధిస్తుందని వారి కుటుంబ సభ్యులు తెలిపారు.

## కోనేరు సిగ లో కొత్త సొగసులు పుంజుకున్న రియల్ ఎస్టేట్



**విస్సన్నపేట,జూన్ 19 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో కోనేరు కు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అనుసంధానంగా 50 లక్షల రూపాయలు నిధులతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దే లక్ష్యంగా కోనేరు సిగలో కొత్త సొగసులను అద్దుతున్నారు. నభూతో నభవిష్యతి అన్న చందంగా వాకింగ్ ట్రాక్,సోలార్ లైటింగ్, జిమ్ కేంద్రం, ఫల పుష్ప ఔషధ మొక్కలు, ఫినిషింగ్, స్టీల్ వంతెన తదితరాలను ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు సమగ్ర సమాచారం అందుతుంది . కోనేరులో ఇప్పటివరకు ఉన్న వేస్ట్ వాటర్ ను తొలగించడమే కాకుండా ప్రత్యేకంగా బోర్లు వేయించి ఫ్రెష్ నీటిని నింపనున్నారు. పట్టణశీ నుండి గతంలో వచ్చే వేస్ట్ వాటర్ ను చెరువులోకి వెళ్లకుండా చెరువు బయట నుండి మళ్లింపు ప్రయత్నం తృతీయ దశకు చేరింది. కోనేరు ఆధునీకరణ సమాచారంతో రియల్ ఎస్టేట్ రంగం ఊపిరి పీల్చుకున్నట్లు కొసమెరుపుగా చెప్పుకుంటున్నారు. గతంలో కొనుగోలుకు ఆసక్తి చూపని వారు కూడా గతంలో ఎప్పుడూ ఊహించని విధంగా కోనేరును మరపురాని మరువలేని మహోన్నతమైన ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు నిర్వాహకులలో ఒకరైన టిడిపి యువ నాయకులు లలితా రామకృష్ణ సిద్ధం కావడంతో పరిసర ప్రాంత భూముల ధరలకు అమాంతంగా రెక్కలు వచ్చాయని సర్వత్ర వినిపిస్తుంది. రాబోయే కాలంలో అధికారులు అనుమతిస్తే బోట్ షికార్ ఏర్పాటు చేసే పరిస్థితి ఉంటుందని తెలుస్తోంది. ఏది ఏమైనా జరగనివి అనుకునేవి జరగటం చూడలేనివి అనుకునేవి చూడటం ఎవరైనా అదృష్టంగానే భావించాలని విసన్నపేటలో కోనేరు అదేవిధంగా కొండ పర్వ మల్లయ్య స్వామి గట్టు పైకి వెహికల్స్ ద్వారా వెళ్లి శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారిని దర్శించుకోవడం కూడా ఒక వరమనే చెప్పాలి అని పలువురు అంటున్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకలు



**తిరువూరు,జూన్ 19 (వార్తాప్రభ) :** తిరువూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో యువ నాయకుడు అఖిలభారత కాంగ్రెస్ పార్టీ నడిపించే నాయకుడు రాహుల్ గాంధీ 56వ జన్మదిన వేడుకలు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పల్లెపాటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు రాహుల్ గాంధీ పుట్టినరోజు పుష్కరించుకొని కాంగ్రెస్ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి ఒకరికొకరు రాహుల్ గాంధీ పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలుపుకున్నారు అనంతరం పల్లెపాటి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ భారతదేశానికి చదువుకున్న యువ నాయకత్వం కావాలి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి అవ్వాలని ఈరోజు దేశంలో ఉన్న యువకులు కోరుకుంటున్నారు ఈరోజు పరిపాలిస్తున్న దేశ ప్రధాని చదువు లేని వ్యక్తి దేశ ప్రధానమంత్రి ఆయన పనికి రాడు దేశ ముందుకెళ్లాలన్నా అభివృద్ధి చెందాలన్న రాహుల్ గాంధీ యువ నాయకుడు దేశ ప్రధాని అయితే యువతకు విద్యా ఉపాధి అవకాశాలు వస్తాయని శ్రీనివాసరావు తెలిపారు

## బాయ్స్ హాస్టల్ సౌకర్యంతో ప్రభుత్వ జూనియర్ కళాశాల




**విస్సన్నపేట,జూన్ 19 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో కేఎంఆర్ అండ్ ఎమ్ ఎస్ ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు బాయ్స్ కు హాస్టల్ వసతి సౌకర్యం కూడా ఉన్నదని కళాశాల యాజమాన్యం తెలియజేసింది. తిరువూరు ఏఎంసి వైస్ చైర్మన్ ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు కుక్కడపు వెంకట నాగేశ్వరరావు మీడియాతో మాట్లాడుతూ ప్రైవేట్ విద్యాసంస్థలు చుట్టుపక్కల పది మండలాలలో లేని సమయంలో తమ తండ్రి కుక్కడపు మోహనరావు ఆర్థిక చేయుత అందించడం జరిగిందని కళాశాల నిర్మాణానికి సంబంధిత స్థలాన్ని దివంగత ల్యాండ్ లార్డ్ ముత్తం శెట్టి సీతారామయ్య వితరణగా ఇచ్చారన్నారు. నాడు హెచ్ఎసి బైపిసి ఎంపీసీ సీఈసీ గ్రూపులు ఉండేవని సీట్లు దొరకక రెండు వెయిటింగ్ లిస్ట్ లలో విద్యార్థులు ఉండేవారన్నారు. అన్ని సౌకర్యాలు కలిగిన ప్రభుత్వ జూనియర్ కళాశాలకు విద్యార్థులు అడ్మిషన్లు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. గత సంవత్సరం రిజల్ట్ లో వెంకట సాయి 470 మార్కులకు 448 మార్కులు, దేవేంద్ర సాయి నాయక్ 424 మార్కులు, మరో విద్యార్థి నాగేశ్వరరావు 400 మార్కులు సాధించారన్నారు. ఫ్రీ ఎడ్యుకేషన్ అందిస్తున్న కుక్కడపు మోహనరావు అండ్ ముత్తం శెట్టి సీతారామయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకునే విద్యార్థులు అత్యున్నత స్థాయికి ఎదగాలని కోరుకుందాం అని చెప్పారు.

## క్లాస్ వైస్ లీడర్ గా చి.వేదుల కార్తికేయ



**విశాఖపట్నం, జూన్ 19 (వార్తాప్రభ) :** విశాఖపట్నం నగరంలో ప్రతిష్టాత్మకమైన గాజువాక లోని వోక్ వ్యాలీ ఇంటర్నేషనల్ స్కూల్లో నాలుగో తరగతి చదువుతున్న చి" వేదుల కార్తికేయ ఆ తరగతి వైస్ లీడర్ గా నియమితులయ్యా డు. గతంలో కార్తికేయ తాత సీనియర్ జర్నలిస్టు నిమ్మరాజు చలపతిరావు తాను చదివిన ప్రకాశం జిల్లా తిమ్మసముద్రంలోని గోరంట్ల వెంకన్న సంస్కృత కళాశాల విద్యార్థి సంఘానికి అధ్యక్షునిగాను( 1979- 1981) ఆపై సుదీర్ఘకాలం వేర్వేరు హోదాల్లో జర్నలిస్టుల సంఘానికి నాయకునిగా వ్యవహరించారు. ఈ సందర్భంలో నిమ్మరాజు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణములను ఏర్పరుచుకోవడం శుభదాయకమన్నారు.

## బాధిత కుటుంబాలకు పార్టీ అండగా ఉంటుంది




**తిరువూరు,జూన్ 19 (వార్తాప్రభ) :** వైసీపీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే శ్రీ నల్లగట్ల స్వామిదాస్ మాట్లాడుతూరాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం రాజ్యమేలుతుంది. తిరువూరు నియోజకవర్గంలో గంజాయి, పేకాట , బెల్ట్ షాప్ లు విపరీతంగా ఉన్నాయి. సాక్ష్యాత్తు కూటమి ఎమ్మెల్యే చెప్పినా స్పందించని పోలీసులు. కూటమి నేతల మాటలు విని కొంతమంది పై మాన్ హ్యాండలింగ్ చేస్తున్న తిరువూరు నియోజకవర్గ పోలీసులు రౌడీ షీటర్లతో అక్రమ మార్గమైన పనులు చేయించటం దుర్మార్గమైన చర్యలు అలానే తిరువూరు లో లో పోలీసులు ప్రయివేట్ పంచాయితీలు, ల్యాండ్ సెటిల్మెంట్ లు,సివిల్ మ్యాటర్ లోకి వెళ్లి సెటిల్మెంట్ లపై పోలీస్ కమీషనర్ దృష్టి కు ఆధారాలతో సహా తీసుకొనివెళ్తున్నాం విజయవాడ కృష్ణలంక లో కాపు యువకుడు గాదె సాయికృష్ణ.. దళిత యువకుడు పేరుపోగు క్రాంతికుమార్ ల మరణం భాధాకరం.వారి మరణాలపై సిబిఐ విచారణ జరిపించాలి. బాధితుల కుటుంబాలకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది

## ఆర్జీయూకేటీ ప్రవేశాలకు ప్రారంభమైన కౌన్సిలింగ్




**నూజివీడు,జూన్ 19 (వార్తాప్రభ) :** 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి నూజివీడు క్యాంపస్ లో ప్రవేశాల ప్రక్రియ శుక్రవారం ప్రారంభమైంది. మొదటి రోజు ప్రవేశాల నిమిత్తం 500 మందికి కాల్ లెటర్లు పంపించగా 444 మంది రిపోర్టు చేశారు. శాక్ ఆడిటోరియంలో ఉదయం తొమ్మిదిన్నర గంటల నుంచి ఈ ప్రక్రియ మొదలయ్యింది అర్హులైన అభ్యర్థుల ధ్రువ పత్రాలను పరిశీలించే నిమిత్తం 30 కౌంటర్లను ఏర్పాటు చేశారు. ప్రభుత్వ హైస్కూల్లో చదివి అత్యధిక మార్కులు పొంది ఆర్జీయూకేటీ నూజివీడులో సీటు సంపాదించిన దివ్య తేజశ్రీ, కార్తిక, యశ్విత, హర్షిణి సత్య దుర్గ, హర్షిణి, సాద్విక, భాను క్రాంతి, షీమా, దేవిప్రియ, అపర్ణ, షిఫా జువేరియా అనే విద్యార్థినులకు విశ్వవిద్యాలయ ఉప కులపతి ఆచార్య మద్దాలి లక్ష్మీనారాయణరావు చేతుల మీదుగా ధ్రువపత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ మరియు ప్రవేశాల కన్వీనర్ ఆచార్య సండ్రా అమరేంద్ర కుమార్, ఆర్జీయూకేటీ ప్రవేశాల చైర్మన్ మరియు నూజివీడు క్యాంపస్ డైరెక్టర్ ఆచార్య గోపాలరాజు, పరిపాలనాధికారి డా. లక్ష్మణరావు అకడమిక్ డీన్ డా. చిరంజీవి, ఫైనాన్స్ ఆఫీసర్ డా. శ్రీనాథ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో నూజివీడు క్యాంపస్ డైరెక్టర్ ఆచార్య గోపాలరాజు మాట్లాడుతూ "ట్రిపుల్ ఐటీలో సీటు సాధించడానికి ఎంతో కష్టపడ్డారని అయితే ఇక్కడి చేరిన తర్వాత కూడా అదే కష్టాన్ని కొనసాగించి ఉత్తీర్ణత సాధించి మంచి ఉద్యోగంతో బయటికి వెళ్లాలని" అన్నారు. అనంతరం ఆర్జీయూకేటీ ప్రవేశాల కన్వీనర్ మరియు రిజిస్ట్రార్ ఆచార్య సండ్ర అమరేంద్ర కుమార్ మాట్లాడుతూ "ఈ సంవత్సరం 80 శాతం మంది విద్యార్థులు నూజివీడు క్యాంపస్'ని ఎంపిక చేసుకున్నారని, తల్లిదండ్రులు కూడా పిల్లలను నిరంతరం పర్యవేక్షించాలని, వారికి అవసరమైన గైడెన్స్ అందించాలని, ఇండియాలోనే అమ్మాయిని ఎక్కువగా ఉన్న క్యాంపస్ ఆర్జీయూకేటీ అని చెప్పడం అతిశయోక్తి కాదని, విద్యార్థులు కష్టపడి చదివి ఇక్కడి నుంచి ఉద్యోగంతో బయటకు వెళ్లాలని, మంచి భవిష్యత్తును కలిగి ఉండాలని" పేర్కొన్నారు. అనంతరం విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య మద్దాలి లక్ష్మీనారాయణరావు మాట్లాడుతూ అధిక సంఖ్యలో సీటు పొందిన అమ్మాయిలను అభినందించారు పదవ తరగతిలో కష్టపడిన స్ఫూర్తిని ఎక్కడ కూడా కొనసాగించి ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ఆర్జీయూకేటీ కల్పించే అవకాశాలను ఉపయోగించుకొని మంచి స్థాయిలో నిలబడాలని సూచించారు. భవిష్యత్తులో సాధించబోయే గొప్ప గొప్ప లక్ష్యాలకు ఇది మొదటి మెట్టని ఆయన పేర్కొన్నారు. ఇంకా ఈ ప్రవేశాల ప్రక్రియలో వివిధ విభాగాల అధ్యాపకులు పాల్గొన్నారు.

## నిరుపేద కు మందుల కోసం 5,000 ఆర్థిక సహాయం అందించిన మానవత



**హనుమాన్ జంక్షన్,జూన్ 19 (వార్తాప్రభ) :** మానవతా హనుమాన్ జంక్షన్ వారిచే వైద్యానికి ఆర్థిక సహకారం అందించారు. ఏపూరు గ్రామానికి చెందిన దొడ్డి సుబ్రహ్మణ్యం ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడుతున్నాడు. అతనికి మందులు నిమిత్తం శుక్రవారం 5,000 వేల రూపాయల ఆర్థిక సహకారం అందించారు. ఈ కార్యక్రమంలో మానవత అధ్యక్షులు బాణాల నరసింహారావు రాష్ట్ర కన్వీనర్ మారబోయిన కోటేశ్వరరావు,కృష్ణాజిల్లా కార్యదర్శి సత్యనారాయణ ట్రెజరర్ ఇందిరాదేవి ,డైరెక్టర్లు రామచంద్రరావు సుబ్బారావు సుబ్బాచారి రాజేశ్వరరావు, చలం కార్యవర్గ సభ్యులు వెంకటస్వామి లక్ష్మణరావు శ్రీధర్ శ్రీరామమూర్తి ప్రభాకర్ రావు, మల్లికార్జున రావు రాఘవేంద్రరావు డైరెక్టర్ కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవన్ ను కలిసిన రామ్ కుమార్ బృందం



**రౌతులపూడి,జూన్ 19 (వార్తాప్రభ) :** బీజేపీ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు మాధవన్ పిలుపుమేరకు ఆయన స్వగృహంలో పూర్వ దీక్షలు చిలుకూరి రాంకుమార్ బృందం కలవడం జరిగింది ఇటీవల కొంత కాలంగా బిజెపి కార్యకర్తలకు పార్టీ నుండి ఎటువంటి సూచనలు కానీ సలహాలు కానీ బిజెపి కార్యకర్తలకు అండదండలు గాని పార్టీ పక్కనపెట్టిన విషయాన్ని చిలుకూరు రామకుమార్ రాష్ట్ర అధ్యక్షులు తెలియజేయడం జరిగిందని తదుపరి కొన్నేళ్లగా ఎటువంటి పార్టీ కార్యక్రమాలు జరగలేదని కార్యకర్తల్లో ఆందోళన చెందుతుందని అధ్యక్షులు వారికి వివరించడం జరిగిందని తదుపరి విషయాలను కార్యకర్తలకు గుర్తింపు వచ్చే విధంగా మన పార్టీ తరపున అండగా ఉండాలని అధ్యక్షులు వారిని తెలియజేసినట్టు ఓ ప్రకటనలో రాంకుమార్ తెలిపారు అలాగే జిల్లాలో ఉన్నటువంటి సమస్యలు కార్యకర్తలపై ఉన్న కొన్ని అపోహలు సందేహాలను వివరించినట్టు ఓ ప్రకటనలో రామ్ కుమార్ తెలియజేశారు ఈ కార్యక్రమానికి చిట్టర పాపారావు యామల దొర రంభలా వెంకటేశ్వరరావు సత్యనారాయణ తదితరులు కార్యక్రమాలో పాల్గొన్నారు

## జిల్లా అదనపు ఎస్పీగా కిషోర్ కుమార్ బాధ్యతలు స్వీకరణ



**కాకినాడ,జూన్ 19 (వార్తాప్రభ) :** కాకినాడ జిల్లా నూతన అదనపు ఎస్పీ (అడ్మిన్)గా డాక్టర్ మహంతి కిషోర్ కుమార్ శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆయన జిల్లా ఎస్పీ జి బిందుమాధవ్'ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, అసాంఘిక కార్యకలాపాల అణచివేత, నేర నియంత్రణకు తీసుకోవాల్సిన పలు కీలక అంశాలపై ఎస్పీతో చర్చించారు.

**అదనపు ఎస్పీకి ఘన స్వాగతం..** డాక్టర్ మహంతి కిషోర్ కుమార్ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా జిల్లా పోలీస్ అధికారులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. కాకినాడ డీఎస్పీ (ఏఆర్) వీజీ శ్రీహరి రావు, ఎస్బీ డీఎస్పీ కేవీవీ సత్యనారాయణ, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఎంవీవీ సత్యనారాయణ మూర్తి, అడిషనల్ ఎస్పీ పిఎ కె రామిరెడ్డితో పాటు పలువురు సీఐలు, ఎస్సైలు మర్యాదపూర్వకంగా కలుసుకొని, పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## గోళ్ళ హేమనందన్( నందు ) కు నివాళులర్పించిన మీడియా నేతలు



**పెనుగంచిప్రోలు, జూన్ 19 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు గ్రామంలోని ఆర్కే ఫంక్షన్ హాల్ లో మీడియా మిత్రుడు గోళ్ళ శ్రీనివాసరావు తనయుడు దివంగత గోళ్ళ హేమ నందన్ ( నందు) కు దిశ దినకర్మ నిర్వహించారు.నందు దిశదినకర్మ లో పెనుగంచిప్రోలు మండల ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు మాదల శ్రీనివాస్, బోళ్ళ రవికుమార్, విశ్రాంత ఉపాధ్యాయుడు ఆవుల రాంబాబు తదితరులు పాల్గొని నివాళులర్పించటమే కాక, వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ, మీడియా మిత్రులు గోళ్ళ శ్రీనివాస రావు కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## యోగ ఫోటోగ్రఫీ లో రాష్ట్ర స్థాయిలో మొదటి బహుమతి గెలుచుకున్న కొత్తపల్లి భాగ్య నవీన్






**జి.కొండూరు,జూన్ 19 (వార్తాప్రభ) :** యోగ ఆంధ్ర-2026 ఉత్సవాలలో భాగంగా రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన యోగ ఫోటోగ్రఫీ పోటీలలో ఎన్టీఆర్ జిల్లా,జి.కొండూరు మండల పరిధిలోని గంగినేనిపాలెం గ్రామానికి చెందిన కొత్తపల్లి సూర్యప్రకాశరావు కుమారుడు కొత్తపల్లి భాగ్య నవీన్ మొదటి బహుమతి గెలు పొందారు.ఈ సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి.వి.రామకృష్ణ నాయక్, మండల యోగాంధ్ర ప్రత్యేక అధికారి డాక్టర్. నీలిమ అభినందనలు తెలియజేశారు.

## జగనన్న కాలనీ విద్యుత్తు వైర్ల తొలగింపు పై అదాలత్ కు ఫిర్యాదు



**విస్సన్నపేట,జూన్ 19 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో శుక్రవారం జరిగిన విద్యుత్ వినియోగదారుల అదాలత్ మరియు అవగాహన సదస్సు కార్యక్రమంలో న్యాయమూర్తి మరియు అధ్యక్షులైన ఎన్ విక్టర్ ఇమ్మానుయేలుకు వైసీపీ నాయకులు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా వైసిపి లీగల్ సెల్ కార్యదర్శి శిరసాని ప్రకాష్, పట్టణ వైసిపి అధ్యక్షులు ఎన్వి కుటుంబరావు పలువురు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



దర్శించండి - తరించండి

స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం

కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.

సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...

శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి

శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్

A/c No. 30178925930, IFSC No. SBIN0010105

మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ


## కాళీమాతను దర్శించుకున్న మంత్రి నారా లోకేష్



**కలకత్తా,జూన్ 19 (వార్తాప్రభ) :** విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ కోల్‌కతాలోని కాళీ మాత ఆలయాన్ని సందర్శించారు. ఆలయ కమిటీ ప్రతినిధులు లోకేష్‌కు స్వాగతం పలికారు. కాళీమాతను దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు. శక్తి స్వరూపిణి కోల్‌కతా కాళీ మాతను దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందని లోకేష్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ అన్నిరంగాల్లో అగ్రగామిగా ఉండాలని, ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, ఆనందమయ జీవితం ప్రసాదించాలని కాళీమాతను వేడుకున్నానన్నారు.


| విజయవాడ | సంపుటి : 25 | సంచిక : 74 | ది. 20-6-2026 | శనివారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 25 | Issue No : 74 | Date : 20-6-2026 | Saturday | Pages : 8 | Rs.1/- |


# రాష్ట్ర వార్షిక రుణ ప్రణాళిక లక్ష్యం రూ.8.10 లక్షల కోట్లు

- డిజిటల్ ఆర్థిక నేరాలను బ్యాంకులు నియంత్రణ చేయాలి
- రుణాల మంజూరులో ఎం.ఎస్.ఎం.ఈ. రంగానికి ప్రాధాన్యత
- విద్యా రుణాలకు అదనంగా 4 శాతం వడ్డీ రాయితీకి నిర్ణయం
- 235వ రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- 2026-27 ఏపీ వార్షిక రుణ ప్రణాళిక విడుదల చేసిన ముఖ్యమంత్రి



**అమరావతి, జూన్ 19 (వార్తాప్రభ) :** డిజిటల్ ఆర్థిక నేరాల నియంత్రణ దిశగా బ్యాంకులు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బ్యాంకర్లకు దిశానిర్దేశం చేశారు. డిజిటల్ అరెస్టులు, ఇతర సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేసేందుకు ఓ ప్రత్యేక ఎస్వోపీని రూపొందించాలని సూచించారు. సచివాలయంలో 235 రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశానికి ముఖ్యమంత్రి హాజరయ్యారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వార్షిక రుణ ప్రణాళికను విడుదల చేశారు. ఈ ఆర్థిక సంవత్సరంలో వివిధ రంగాలకు రూ.8.10 లక్షల కోట్ల మేర రుణాలను మంజూరు చేయాలని నిర్ణయించారు. వ్యవసాయం సహా ప్రాధాన్యతా రంగాలకు రూ.5.4 లక్షల కోట్లు, ఇతర రంగాలకు రూ.2.70 లక్షల కోట్లను ఇవ్వాలని ప్రణాళిక చేశారు. ప్రత్యేకించి వ్యవసాయ రంగానికి రూ.3.60 లక్షల కోట్లు, పంట రుణాల కింద రూ.2 లక్షల కోట్లు ఇవ్వాలని బ్యాంకులు నిర్ణయించాయి. వ్యవసాయ యాంత్రీకరణ రూ.10,693 కోట్ల మేర ఆర్థిక సహకారం అందించాలని రుణ ప్రణాళికలో పేర్కొన్నాయి. ఎంఎస్ఎంఈ రంగానికి రూ.1.55 లక్షల కోట్లు, మైక్రో ఎంటర్ ప్రైజెస్ కోసం రూ.70 వేల కోట్లు, గృహనిర్మాణానికి రూ.11,500 కోట్లు, విద్యా రుణాలకు రూ.2,500 కోట్లు కేటాయిస్తున్నట్టు రుణ ప్రణాళికలో వెల్లడించాయి. 2026-27 వార్షిక రుణ ప్రణాళికపై బ్యాంకర్లతో సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ.. "ఎంఎస్ఎంఈలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోంది. ఈ రంగానికి బ్యాంకులు విరివిగా రుణాలు మంజూరు చేసి ప్రోత్సహించాలి. కేంద్రం కూడా ఆటోపైలట్ మోడ్ లో రుణాలు ఇవ్వాలని చెబుతోంది. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా స్టార్టప్‌లు, ఆవిష్కరణలు వస్తున్నాయి. అర్హులైన వారికి రుణాలు ఇవ్వటంలో బ్యాంకులు ముందుకు రావాలి. దేశానికి ప్రత్యేక యూనికార్న్ సంస్థలు అవసరం అవుతాయి. వయబిలిటీ- సస్టెయినబిలిటీ అనేది వ్యాపార సంస్థలకు అత్యంత కీలకం. బ్యాంకులకు పూర్తి సహకారం అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. రుణ వితరణ, ఎన్పీఏలపై బ్యాంకర్లు- అధికారులతో ఓ కమిటీ ఏర్పాటు చేయాలి. కేంద్ర ప్రాయోజిత పథకాలను పూర్తి స్థాయిలో వినియోగించుకుంటాం. వన్ ఫ్యామిలీ వన్ ఎంట్రప్రెన్యూర్ కార్యక్రమం ద్వారా పెద్ద ఎత్తున వ్యాపార వేత్తలను తయారు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. అక్వా రంగానికి కూడా బ్యాంకులు ప్రోత్సాహకం ఇవ్వాలి. వీటి ద్వారా సంపద సృష్టించేందుకు అస్కారం ఉంటుంది. సబ్సీడీపై 200 మెకనైజ్డ్ బోట్ల కొనుగోలుకు సంబంధించి కూడా బ్యాంకులకు ప్రతిపాదనలు ఇచ్చాం. డిజిటల్ ఆర్థిక నేరాల్లో బాధితులు సొమ్ము కోల్పోకుండా బ్యాంకులు తక్షణం స్పందించాలి. నేరస్తులను పట్టుకోవటం ఆలస్యం అవుతోంది. బ్యాంకులు సెంట్రల్ ట్రాన్సాక్షన్ మోనిటరింగ్ సెల్స్‌ను ఏర్పాటు చేసి ఫైనాన్షియల్ ఫ్రాడ్స్‌ను నియంత్రించాలి. డిజిటల్ అరెస్టు పేరిట చదువుకున్నవారు కూడా పెద్ద మొత్తంలో నగదు కోల్పోతున్నారు. ఏపీలో గడచిన మూడు నెలల్లో పెద్ద ఎత్తున ప్రజలు ఈ డిజిటల్ ఫ్రాడ్ లో నగదు కోల్పోయారు. ఈ నేరాలను విశ్లేషించి తగిన ఎస్వోపీని చేపట్టాలి. ఈ నేరాలపై ప్రజలను చైతన్య పరిచేలా పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపట్టాలి. "అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

**విద్యా రుణాల వడ్డీపై 4 శాతం అదనంగా రాయితీ..**

"విద్య రుణాలపై వడ్డీలో 4 శాతం రాయితీ ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది. పీఎం విద్యానిధి స్కీమ్‌కు అనుబంధంగా ఈ కార్యక్రమం చేపట్టాలని ఆలోచన చేస్తున్నాం. దేశ, విదేశాల్లో ఉన్నత విద్య అభ్యసించే విద్యార్ధులకు వెసులుబాటు కల్పించేలా ఈ నిర్ణయం తీసుకున్నాం. పునరుత్పాదక ఇంధనానికి కూడా రుణ మంజూరీ బాగా పెంచాల్సిన అవసరం ఉంది. పీఎం సూర్యఘర్ కింద 10 లక్షల కుటుంబాలకు పథకాన్ని అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. పీఎం విశ్వకర్మ లాంటి కేంద్ర పథకాలకు బ్యాంకులు పూర్తిగా సహకారాన్ని అందించాలి. బ్యాంకర్లు- ప్రభుత్వ విభాగాల మధ్య మెరుగైన సమన్వయం ఉండాలి. ప్రైవేటు బ్యాంకులు కూడా స్టాండప్ ఇండియా లాంటి పథకాలను అమలు చేసేలా లబ్ధిదారులకు రుణాలు మంజూరు చేయాలి. బ్యాంకులు సామాజిక బాధ్యతగా లబ్ధిదారులను ఆదుకోవాల్సిందే. డైరీ, ఆక్వా కల్చర్, కోల్డ్ చైన్ లాంటి వివిధ రంగాలు వృద్ధి చెందేలా రాష్ట్ర స్థూల ఉత్పత్తి సాధనలో బ్యాంకర్లు సహకారం అందించాలి. జిల్లా కలెక్టర్లు కూడా స్థానిక అవకాశాలను లబ్ధిదారులు అందిపుచ్చుకునేలా బ్యాంకర్లతో మాట్లాడాలి. ఎస్సీ,ఎస్టీ, బీసీ లాంటి వెనుకబడిన వర్గాల లబ్ధిదారులకు పూర్తి ఆర్థిక చేయూత ఇవ్వాలి. బ్యాంకులకు లాభాపేక్ష మాత్రమే కాదు సామాజిక బాధ్యత, సమాజం పట్ల కమిట్‌మెంట్ ఉండాలి. హౌసింగ్ లబ్ధిదారులకు కూడా రుణాలు మంజూరులో జాప్యం చేయవద్దు." అని సీఎం స్పష్టం చేశారు.

**అమరావతి బ్యాంక్ స్ట్రీట్ లో ఐకానిక్ బ్యాంకు భవనాలు..** "అమరావతి రాజధానిలో భూములు తీసుకున్న బ్యాంకులు ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ లో ఉన్న బ్యాంక్స్ స్ట్రీట్ లో త్వరితగతిన నిర్మాణాలు పూర్తి చేయాలి. ప్రతీ బ్యాంకూ తమకు ఓ ఐకానిక్ భవనం ఉండేలా చూసుకోవాలి. రిజర్వు బ్యాంక్ కూడా ఏపీలో తమ కార్యకలాపాలను మరింత విస్తృతం చేయాలి. ఎంఎస్ఎంఈలకు రుణ సహకారం అందిస్తే పెద్ద ఎత్తున ఉపాధి, ఉద్యోగ అవకాశాలు బాగా పెరుగుతాయి.



## నందనవనానికి శ్రీకారం చుట్టిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

- పర్యావరణ పునరుద్ధరణ దిశగా అడుగులు వేసిన ఉప ముఖ్యమంత్రి
- మైనింగ్ తో క్షీణించిన అడవుల పునఃస్థాపన దిశగా అడుగులు



**అమరావతి,జూన్ 19 (వార్తాప్రభ) :** అటవీ, పర్యావరణ శాఖల పరిపాలన, పర్యవేక్షణ కార్యాలయం అరణ్యారామానికి భూమి పూజ చేసిన అనంతరం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ మరో అద్భుత కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. నందనవనం పేరిట మైనింగ్ తో పర్యావరణ విధ్వంసం జరిగిన ప్రాంతంలో ప్రకృతికి పునరుజ్జీవం పోసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. దేశ వాళీ మర్రి మొక్కను నాటి నందనవనానికి తిరిగి ప్రాణం పోశారు. 2013 నుంచి ఆ ప్రాంతంలో చేపట్టిన మైనింగ్ కార్యకలాపాలు సహజ సిద్ధమైన కొండ భాగం, అటవీ భాగం తీవ్రంగా క్షీణించింది. విచ్చలవిడిగా పర్యావరణ విధ్వంసం జరిగింది. ఆ ప్రాంతంలో ప్రకృతిని పునరుజ్జీవింప చేసే బృహత్తర కార్యక్రమాన్ని పవన్ కళ్యాణ్ మొదలుపెట్టారు. మైనింగ్ కారణంగా క్షీణించిన అటవీ భాగంలో పచ్చదనాన్ని పునఃస్థాపన దిశగా చేపట్టిన మొట్టమొదటి కార్యక్రమంగా నందనవనం నిలువనుంది. అక్రమ మైనింగ్ తో ధ్వంసం అయిన ఈ ప్రాంతం మొత్తం మొక్కలతో నిండి "నందనవనం"గా రూపాంతరం చెందాలన్న సంకల్పంతో మర్రి మొక్కను నాటారు. రాష్ట్రవ్యాప్తంగా పచ్చదనాన్ని పెంపొందించడం, ప్రకృతి వనరుల పునరుద్ధరణ ద్వారా భావి తరాలకు స్వచ్ఛమైన గాలి, వనరులతో కూడిన వాతారణాన్ని అందించాలన్న లక్ష్యంతో నందనవనం కాన్సెప్ట్ ముందుకు తీసుకువెళ్తున్నట్టు ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు.

## ఐ&పి.ఆర్.జాయింట్ డైరెక్టర్ గా ముమ్మడి వెంకటేశ్వర ప్రసాద్ బాధ్యతల స్వీకరణ



**విజయవాడ, జూన్ 19 (వార్తాప్రభ) :** సమాచార పౌర సంబంధాల శాఖ విజయవాడ కమిషనరేట్ లో శుక్రవారం ఉదయం జాయింట్ డైరెక్టర్ గా ముమ్మడి వెంకటేశ్వర ప్రసాద్ పదవీ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం వెలగపూడి రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు కె.ఎస్. విశ్వనాథన్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా సంచాలకులు కె.ఎస్. విశ్వనాథన్ ముమ్మడి వెంకటేశ్వర ప్రసాద్‌కు శుభాకాంక్షలు తెలియజేసి, నూతన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా ముమ్మడి వెంకటేశ్వర ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్ధసారథి, సంచాలకులు కె.ఎస్. విశ్వనాథన్ మార్గనిర్దేశంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు మరియు ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు విస్తృతంగా చేరవేసేందుకు వివిధ ప్రసార మాధ్యమాల ద్వారా సమర్ధవంతమైన ప్రచార కార్యక్రమాలు నిర్వహించేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ముమ్మడి వెంకటేశ్వర ప్రసాద్ 1987 జూన్ 2 న సమాచార పౌర సంబంధాల శాఖ లో చేరారు. గత 39 సంవత్సరాలుగా శాఖలో వివిధ హోదాల్లో విధులు నిర్వహిస్తూ కడప, చిత్తూరు, అనంతపురం, ఖమ్మం, ప్రకాశం, నెల్లూరు, విజయవాడ, కృష్ణ జిల్లాల్లో సేవలందించారు. ఆయా జిల్లాల్లో విధులు నిర్వహించిన సమయంలో జిల్లా కలెక్టర్లు, ఉన్నతాధికారుల ప్రశంసలు అందుకొని నిర్మొహమాట, నిక్కచ్చ అధికారిగా గుర్తింపు పొందారు.

## చంద్రబాబు ను కలిసిన గాదె సాయి కృష్ణ తల్లి



**విజయవాడ,జూన్ 19 (వార్తాప్రభ) :** విజయవాడ కృష్ణలంకకు చెందిన గాదె సాయి కృష్ణ తల్లి విజయలక్ష్మి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును సీఎం క్యాంపు కార్యాలయంలో కలిశారు. తన కుమారుడి అదృశ్యం ఘటనపై విచారణ జరిపి న్యాయం చేయాలని ముఖ్యమంత్రిని కోరారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఆమెకు ధైర్యం చెప్పారు. ఘటనపై నిష్పక్షపాతంగా దర్యాప్తు జరిపిస్తామని హామీ ఇచ్చారు. విజయలక్ష్మితో మాట్లాడి మొత్తం ఘటనపై వివరాలు తెలుసుకున్నారు. తన కుటుంబానికి న్యాయం చేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇవ్వడంపై విజయలక్ష్మి సంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రిని కలిసిన తర్వాత తమకు న్యాయం జరుగుతుందనే విశ్వాసాన్ని ఆమె వ్యక్తం చేశారు. సమగ్ర విచారణ జరిపి నిందితులకు శిక్ష పడేలా చూస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ ఇచ్చారని గాదె విజయలక్ష్మి తెలిపారు.

## కోల్ కతాలో మంత్రి లోకేష్ పెట్టుబడుల వేట

**కోల్‌కతా,జూన్ 19 (వార్తాప్రభ) :** వెళ్ళేది ఏ కార్యక్రమమైనా ఏపీ బ్రాండ్ ను ప్రమోట్ చేయడమే ఏకైక లక్ష్యంగా రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి లోకేష్ పని చేస్తున్నారు. ఏ చిన్న అవకాశం దొరికినా మా రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టండి, మా యువతకు ఉద్యోగాలు ఇవ్వండి అంటూ రాష్ట్రాన్ని ప్రమోట్ చేస్తారు. ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్లీనరీ సెషన్ లో పాల్గొనేందుకు మంత్రి లోకేష్ శుక్రవారం కోల్ కతా వెళ్లారు. ఆ కార్యక్రమంలో తమ ప్రసంగం పూర్తయిన వెంటనే పెట్టుబడుల వేట ప్రారంభించారు. మధ్యాహ్నం ప్లీనరీ సమావేశం తర్వాత కేవలం 5 గంటల వ్యవధిలో మంత్రి లోకేష్ 17 మంది పారిశ్రామికవేత్తలను కలిసి తమ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాల్సిందిగా ఆహ్వానించారు. రాష్ట్రంలో పెట్టుబడులకు గల అవకాశాలు, అనుకూలతలను గురించి చెబుతూ లోకేష్ చేస్తున్న అభ్యర్థన పెట్టుబడిదారులను ఆకర్షిస్తోంది.

## అమరావతిలో డిజిటల్ మౌలిక సదుపాయాలు

### రాజధానిలో వేగంగా బ్యాంక్ స్ట్రీట్ నిర్మాణ పనులు

### సీఆర్డీఏ అథార్టీ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు



**అమరావతి,జూన్ 19 (వార్తాప్రభ) :** అమరావతి రాజధానిలో బ్యాంక్ స్ట్రీట్ నిర్మాణ పనులు వేగంగా పూర్తయ్యేలా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సీఆర్డీఏ అధికారులను ఆదేశించారు. బ్యాంకుల ప్రధాన కార్యాలయాల నిర్మాణానికి అవసరమైన అనుమతుల విషయంలో జాప్యం చేయవద్దని స్పష్టం చేశారు. సీఎం క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సీఆర్డీఏ అథారిటీ సమావేశం జరిగింది. రాజధాని ప్రాంతంలోని ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ లో వివిధ బ్యాంకుల ప్రధాన కార్యాలయాల నిర్మాణాల అంశంపై చర్చించారు. బ్యాంకు కార్యాలయాల నిర్మాణాలకు సీఆర్డీఏ వైపు నుంచి పూర్తి సహకారాన్ని అందించాలని ముఖ్యమంత్రి సూచించారు. బ్యాంక్ స్ట్రీట్‌లో కార్యాలయాలు ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చిన 13 బ్యాంకుల్లో 11 సంస్థలు తమ కార్యాలయాల నిర్మాణ బాధ్యతలను సీపీడబ్ల్యూడీకు అప్పగించారని అధికారులు సీఎంకు వివరించారు. పూర్తి సమన్వయంతో త్వరితగతిన ఈ నిర్మాణాలు పూర్తి అయ్యేలా చూడాలని సీఆర్డీఏ అధికారులకు దిశానిర్దేశం చేశారు. రాజధానిలో డిజిటల్ మౌలిక సదుపాయాల కల్పన విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఫోన్, కేబుల్, ఇంటర్నెట్ కనెక్టివిటీలకు సంబంధించి ఎక్కడా ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. రాజధాని అమరావతి నగరంలో పీపీపీ విధానంలో డిజిటల్ మౌలిక వసతులను ఏర్పాటు చేసేలా చూడాలని ఆదేశించారు. అమరావతిని నివాసయోగ్యమైన నగరంగా తీర్చిదిద్దడమే కాకుండా.. నివాస వ్యయం తగ్గించేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. పైప్డ్ గ్యాస్ కనెక్షన్ తో పాటు , ఇండక్షన్ స్టవ్‌ల వినియోగాన్ని ప్రోత్సహించాలని, డిస్ట్రిక్ట్ కూలింగ్ వంటి వ్యవస్థలను అందుబాటులోకి తీసుకురావాలని సీఎం చెప్పారు. రాజధాని ప్రాంతంలో సుందరీకరణకు ప్రాధాన్యం ఇవ్వాలని సీఎం సూచించారు.


**CHANGE OF NAME**

I, **BANAVATHU RAMBABU NAIK, S/o. Balaji Nayak (Old Name)**, R/o. # 26-69/1, SF-2, Kota Nageswara Street, Kabela Centre, Vidyadhara Puram, Vijayawada, NTR District-520012, A.P. India. I have changed my name as **RAMBABU NAYAK B, S/o. Balaji Nayak (New Name)**. Hereafter my name is known as **RAMBABU NAYAK B, S/o. Balaji Nayak (New Name).**


## "పీఐబీ వార్తాలాప్" ను ప్రారంభించిన కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు

- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని 12 ఏళ్ల పరివర్తనాత్మక పాలనపై ప్రత్యేక చర్చ

**భీమవరం,జూన్ 19 (వార్తాప్రభ) :** కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన పత్రికా సమాచార కార్యాలయం (పీఐబీ) ప్రాంతీయ కార్యాలయం విజయవాడ ఆధ్వర్యంలో భీమవరంలో జిల్లా మరియు గ్రామీణ పాత్రికేయుల కోసం ఒక రోజు మీడియా ఔట్రీచ్ వర్క్‌షాప్ 'వార్తాలాప్'ను కేంద్ర ఉక్కు మరియు భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ శుక్రవారం ప్రారంభించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో 12 ఏళ్ల సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనను దేశవ్యాప్తంగా అందరికీ చేరువ చేసేందుకు నిర్వహిస్తున్న కార్యకలాపాలలో భాగంగా ఈ వర్క్‌షాప్ నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన జర్నలిస్టులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర సహాయ మంత్రి మాట్లాడుతూ గడిచిన పన్నెండేళ్లలో వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి, మౌలిక సదుపాయాలు, ఆరోగ్య సంరక్షణ, విద్య, మహిళా సాధికారత, డిజిటల్ గవర్నెన్స్, ఆర్థిక చేరిక మరియు సామాజిక సంక్షేమం వంటి రంగాలలో భారత ప్రభుత్వం సాధించిన అద్భుతమైన విజయాలను కొనియాడారు. ప్రభుత్వ విధానాలు, పథకాలు లక్షలాది మంది పౌరుల జీవితాల్లో విప్లవాత్మక మార్పులను తీసుకువచ్చాయని, అభివృద్ధి చెందిన భారతదేశ నిర్మాణానికి బలమైన పునాది వేశాయని ఆయన పేర్కొన్నారు. ప్రజాస్వామ్య సమాజంలో పాత్రికేయుల పాత్ర




అత్యంత కీలకమైందని కేంద్ర మంత్రి అన్నారు. ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన ఖచ్చితమైన, వాస్తవ సమాచారాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన సూచించారు. జిల్లా, గ్రామీణ విలేకరులు ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య ఒక వారధిలా పనిచేస్తారని, లబ్ధిదారులలో సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించడంలో వీరు కీలక పాత్ర పోషిస్తారని అన్నారు. రాజ్యసభ సభ్యులు (ఎంపీ) పాక వెంకట సత్యనారాయణ మాట్లాడుతూ.. రైతు సంక్షేమమే భారత ప్రభుత్వ ప్రధాన ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. రైతుల ఆదాయాన్ని పెంచడం, ఆధునిక వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడం, దేశవ్యాప్తంగా గ్రామీణాభివృద్ధిని మెరుగుపరచడం వంటి వివిధ కార్యక్రమాలను ఆయన ప్రస్తావించారు. పీఐబీ విజయవాడ డైరెక్టర్ జి. సురేష్ కుమార్ పాత్రికేయులను ఉద్దేశించి మాట్లాడుతూ.. వివిధ ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలు, నిర్ణయాలపై నమ్మకంగా, సకాలంలో సమాచారాన్ని అందించడం ద్వారా ప్రభుత్వానికి, పాత్రికేయులకు మధ్య పీఐబీ ముఖ్యమైన వారధిలా పనిచేస్తుందని అన్నారు. ఇటువంటి కార్యక్రమాలు మీడియాకు వివిధ ప్రతిష్టాత్మక పథకాలు, అభివృద్ధి కార్యకలాపాలపై మరింత అవగాహన కల్పించడానికి సహాయపడతాయని అన్నారు. భీమవరం ఎంపీఈడీఏ ప్రాంతీయ విభాగం డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ గోపాల్ ఆనంద్ మాట్లాడుతూ.. ఆక్వాకల్చర్ సాగులో ప్రభుత్వ కార్యక్రమాల ప్రాముఖ్యత, స్థిరమైన వృద్ధికి ఉన్న అవకాశాల గురించి పాత్రికేయులకు వివరించారు. లబ్ధిదారులు, రైతు వర్గాలలో అవగాహన కల్పించడంలో మీడియా పాత్రను ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు. ఈ వర్క్‌షాప్ ముగింపులో ఒక ఇంటరాక్టివ్ సెషన్ (సందేహాల నివృత్తి కార్యక్రమం) నిర్వహించారు. ఇందులో కేంద్ర ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై విలేకరులు నిపుణులతో పరస్పరం తమ అభిప్రాయాలను పంచుకున్నారు.

# సంపాదకీయం

## ఏపీ లో బీసీ రిజర్వేషన్ పై ఉత్కంఠ

ఏపీలో బీసీ జనాభా ఎక్కువ అని చెబుతారు. అంచనాల మేరకు చూస్తే మొత్తం జనాభాలో సగానికి పైగా బీసీలు ఉంటారని లెక్క వేస్తూంటారు. అయితే ఈ మధ్య కాలంలో ఎపుడూ కులగణన అన్నది జరగలేదు. ఎపుడో దశాబ్దాల క్రితం నాటి వివరాలు ఉన్నాయి. ఇక కేంద్ర ప్రభుత్వం కుల గణనతో పాటు జనాభా గణనను కలిపి లెక్కించాలని తీసుకున్న నిర్ణయం ద్వారా పక్కాగా సమాచారం రావచ్చు అని అంటున్నారు. మరో వైపు చూస్తే కనుక బీసీలకు రిజర్వేషన్లు ఎంత శాతం ఇవ్వాలన్న దాని మీద చర్చ అయితే పెద్ద ఎత్తున సాగుతోంది. ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ అన్నది అతి ముఖ్య పాత్రను పోషించబోతోంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం డెడికేషన్ కమిషన్ ని ఆ మధ్య నియమించింది. ఈ కమిషన్ ఏపీలోని మొత్తం 28 జిల్లాలలో పర్యటించి ఆయా ప్రాంతాలలో బీసీల సామాజిక వర్గాల పరిస్థితులు ఆర్థిక సామాజిక రాజకీయ కోణంలో సమగ్రమైన అధ్యయనం చేయడం ద్వారా పూర్తి నివేదికను తెప్పించుకోవాలని ఏపీలోని కూటమి ప్రభుత్వం భావిస్తోంది. ఈ క్రమంలో రాజీవ్ రంజన్ మిశ్రా నాయకత్వంలో డెడికేషన్ కమిషన్ జిల్లాలలో పర్యటిస్తోంది. రాష్ట్రంలో బీసీల సామాజిక ఆర్థిక విద్యా రాజకీయ పరిస్థితులపై క్షేత్రస్థాయిలో సమగ్ర అధ్యయనం చేపట్టి వాస్తవ పరిస్థితులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు డెడికేటెడ్ కమిషన్ కృషి చేస్తోందని చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా అంటున్నారు. ఇక ఏపీలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ రిజర్వేషన్ల ఖరారు చేయడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన డెడికేటెడ్ కమిషన్ త్వరలోనే పూర్తి నివేదికను సమర్పిస్తుందని ఆయన చెప్పారు. ప్రజలు, సంఘాల ప్రతినిధుల నుంచి అందుతున్న సూచనలు, వినతులను పరిశీలించి సమగ్ర నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి న్ సమర్పిస్తామని రాజీవ్ రంజన్ మిశ్రా తెలిపారు. నెల్లూరులో జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహింఇదిలా ఉంటే బీసీలు జనాభాలో సగం ఉన్నందున తమ వాటా ప్రకారం యాభై శాతం రిజర్వేషన్లు కోరుతున్నారు. దాదాపుగా 160కి పైగా బీసీ కులాలు ఏపీలో ఉన్నాయి. ఇందులో ఆరేడు శాతానికి పైగా జనాభా ఉన్న బీసీ కులాలు కూడా ఉన్నాయి. ఉత్తరాంధ్రాలో చూస్తే ఏకంగా 80 శాతం బీసీలే ఉన్నారు. అలాగే కోస్తాలోని మొత్తం 101 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో చూస్తే కనుక మెజారిటీ బీసీలు ఉన్నాయి. ఇక రాయలసీమ జిల్లాలలోనూ తమ సంఖ్య అధికమే అని చెబుతున్నారు. రాజకీయంగా తాము ఇంతకాలం నష్టపోయామని ఇపుడు తమ జనాభాను అనుసరించి రిజర్వేషన్లు ఖరారు చేయాలని వారు అంటున్నారు. ఇక చూస్తే ఏపీలో కూటమిని నాయకత్వం వహిస్తున్న టీడీపీ బీసీల పార్టీగా ప్రాచుర్యం పొందింది. టీడీపీ పుట్టిన నాటి నుంచీ బీసీలకు రాజకీయ అవకాశాలు పెద్ద ఎత్తున లభించాయి. ఈ నేపథ్యంలో టీడీపీ కూటమి బీసీ కమిషన్ ని నియమించడం ద్వారా అధిక శాతం రిజర్వేషన్లు ఆ సామాజిక వర్గానికి దక్కేలా చూడాలని అనుకుంటోంది. తద్వారా చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకుని బీసీలకు అత్యధిక మేలు చేసిన పార్టీగా తన స్థానాన్ని సుస్థిరం చేసుకోవాలని చూస్తోంది. దీంతో బీసీలకు రిజర్వేషన్లు ఏపీలో ఎంత దక్కుతుంది అన్నది ఉత్కంఠను పెంచుతోంది. ఈ నెలాఖరు నాటికి నివేదిక ప్రభుత్వానికి చేరుతుందా అన్న చర్చ కూడా సాగుతోంది.

# "వైద్యులందరూ అంటు వ్యాధుల వ్యాప్తి సమాచారాన్ని ప్రభుత్వానికి తెలియజేయాలి "

**జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె .విజయలక్ష్మి .**




**గుంటూరు టౌన్ జూన్ 19 :**(వార్తా ప్రభ ప్రతినిధి)ప్రవేట్ ఆసుపత్రులు ,క్లినిక్ లు, దయాగ్నస్టిక్ సెంటర్ లు నిర్వహిస్తున్న వైద్యులందరూ తప్పనిసరిగా అంటువ్యాధులను గుర్తిస్తే ఆ సమాచారాన్ని ఎప్పటికప్పుడు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ హెల్త్ ఇన్ఫర్మేషన్ ప్లాట్ ఫామ్(ఐ హెచ్ ఐ పి) లో నమోదు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె విజయలక్ష్మి అన్నారు. గురువారం సాయంత్రం స్థానిక జిఎంఎ హాల్లో ఐఎంఏ గుంటూరు శాఖ ఆధ్వర్యంలో , జపైగో సంస్థ,రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో వైద్యులకు ఐ హెచ్ ఐ పి పోర్టల్ వినియోగంపై నిర్వహించిన అవగాహన సభలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు .సమావేశానికి గుంటూరు ఐఎంఏ శాఖ అధ్యక్షులు డాక్టర్ టి. సేవ కుమార్ అధ్యక్షత వహించారు .డాక్టర్ కె. విజయలక్ష్మి ప్రసంగాన్ని కొనసాగిస్తూ కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు అంటువ్యాధుల నిరోధం, నిర్మూలన లక్ష్యంగా ఇంటిగ్రేటెడ్ డిసీజ్ సర్వైలెన్స్ ప్రోగ్రామ్ ను ఏర్పాటు చేశాయని ,ఆ ప్రోగ్రాం లో భాగంగా అంటూ వ్యాధులు వ్యాప్తిని గుర్తించిన ప్రాంతాలలో త్వరత గతిన నివారణ ,నిరోధక చర్యలను చేపట్టి ,వ్యాప్తిని అరికట్టేందుకు రాపిడ్ రెస్పాన్స్ టీమ్ లను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ ఆసుప పత్రులలో అంటు వ్యాధులను గుర్తింపు, వ్యాప్తి సమాచారం ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి అందుతోందని ,ప్రైవేటు ఆసుపత్రులు, క్లినిక్ లు,వ్యాధి నిర్ధారణ కేంద్రాల నుంచి ఆశించిన స్థాయిలో సమాచారం అందటం లేదన్నారు. ప్రభుత్వం ఆన్లైన్ ఇంటిగ్రేటెడ్ హెల్త్ ఇన్ఫర్మేషన్ ప్లాట్ఫారం ఏర్పాటు చేసిన ప్రైవేటు వైద్యుల నుండి పెద్దగా స్పందన రావడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. తొలుత వ్యాధిగ్రస్తులు ఎక్కువమంది ప్రైవేటు వైద్యులను ఆశ్రయిస్తారని ,వారి సమాచారం ప్రభుత్వానికి చేరడం వల్ల ప్రభుత్వం ఏ స్థాయిలో నియంత్రణ ,నిరోధక చర్యలు చేపట్టాలో నిర్ణయం తీసుకునే అవకాశం ఏర్పడుతుందన్నారు. ప్రజారోగ్య పరిరక్షణకు, ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సాధనకు ప్రైవేటు వైద్యులందరూ తమకు సహకరించాలని డాక్టర్ కె .విజయలక్ష్మి కోరారు. ఐఎంఏ గుంటూరు శాఖ అధ్యక్షులు డాక్టర్ టి సేవకుమార్ మాట్లాడుతూ వ్యాధిగ్రస్తుల సమాచారం నమోదులో వైద్యులకు అనేక సమస్యలు ఎదురవుతున్నాయి అన్నారు. వ్యాధిగ్రస్తులు సరైన సమాచారం ఇవ్వకపోవడం, పోర్టల్ లో అడిగిన ఏదైనా సమాచార ఇవ్వకపోతే తదుపరి ముందుకు వెళ్లే అవకాశం లేకపోవడం ,తగిన సమయం లేకపోవడం, సిబ్బందికి శిక్షణ లేకపోవడం, సమాచారం ఇచ్చిన వ్యాధిగ్రస్తుల ఇంటికి వివిధస్థాయిల ప్రభుత్వ అధికారులు సందర్శించడం వల్ల ఆ వ్యక్తులకు ఇబ్బందులు కలగడం వంటి ఎన్నో సమస్యలు ఉన్నాయన్నారు .ప్రభుత్వ వైద్య అధికారులు ,ప్రైవేటు వైద్యుల మధ్య మంచి సమన్వయం ఉన్నప్పుడే అది విజయవంతం అవుతుందన్నారు .ప్రైవేట్ వైద్యుల నుండి సమాచారం అందినప్పుడు వ్యాధిగ్రస్తుల దగ్గరకు వైద్య సిబ్బందిని ఒకరిని మాత్రమే పంపి సమాచారం సేకరించాలన్నారు .ఐ డి ఎస్ పి విభాగం జేపైగో స్టేట్ సీనియర్ ప్రోగ్రామ్ మేనేజర్ డాక్టర్ పి. వరప్రసాద్ మాట్లాడుతూ ఆసుపత్రులు క్లినిక్ ల, దయాగ్నొస్టి క్ సెంటర్ల నిర్వాహకులు ఆయా ప్రాంతాలలో వ్యాప్తి చెందుతున్న వ్యాధుల సమాచారాన్ని ఇప్పుడు అత్యంత సులువుగా ఐ హెచ్.ఐ.పి లో నమోదు చేయవచ్చునన్నారు. ఇది ఒక రాష్ట్రానికి, దేశానికి సంబంధించినది మాత్రమే కాదని ప్రపంచవ్యాప్త కార్యక్రమం అన్నారు. ఏ దేశంలో ఏ మూలన ఏ కొత్త వ్యాధి వెలుగు చూసినా సత్వర నిరోధక చర్యలు చేపట్టకపోతే అతి తక్కువ కాలంలో అనేక దేశాలకు వ్యాప్తి చెందడం జరుగుతుందన్నారు .అందుకు కరోనానే ఉదాహరణ అన్నారు .ఇప్పుడు ఆఫ్రికాలోఎబోలా, కేరళలో నిఫా వైరస్ లువ్యాప్తి చెందుతున్నాయి అన్నారు. వ్యాధులను గుర్తించిన ఆయా ప్రాంత వైద్యులు ప్రభుత్వనికి సమాచారం ఇచ్చితే సత్వర నిరోధక చర్యలు చేపట్టవచ్చునన్నారు. ఆర్థిక, ఆరోగ్య నష్టాలను అరికట్టవచ్చును అన్నారు. కార్యక్రమంలో డేటా ఆఫీసర్లు వరప్రసాద్, చంద్రశేఖర్ కార్యక్రమం కోఆర్డినేటర్ డాక్టర్ సోహైల్ అహ్మద్, జేమ్స్, ఐఎంఏ గుంటూరు శాఖ ఉపాధ్యక్షులు డాక్టర్ ఎం శివ ప్రసాద్ ,కార్యదర్శి డా.బి. సాయి కృష్ణ సంయుక్త కార్యదర్శి డాక్టర్ సిహెచ్ శ్రీనివాసరెడ్డి ప్రైవేట్ ఆసుపత్రుల నిర్వాహకులు, ఐఎంఏ గుంటూరు శాఖ సభ్యులు తదితరులు పాల్గొన్నారు .

# మెరుగైన వైద్యం కోసం ఎల్ ఓ సీ అందజేత






**విజయవాడ పశ్చిమ జూన్ 19 :**(వార్తా ప్రభ ప్రతినిధి)ఎమ్మెల్యే సుజనా చౌదరి సౌజన్యంతో ముఖ్యమంత్రి సహాయనిది నుండి మంజూరైన ఎల్ ఓ సీ (లెటర్ ఆఫ్ క్రెడిట్) ను శుక్రవారం ఎన్డీఏ కార్యాలయంలో కూటమి నేతలు అందజేశారు .52 వ డివిజన్, మల్లికార్జున పేటకు చెందిన జీ జయలక్ష్మి (32) ఇటీవల పసికందుకు జన్మనిచ్చింది 3 నెలల ఆ చిన్నారి నాన్-ఇన్వాసివ్ వెంటిలేషన్ (ఎన్ ఐ వి) థెరపీ ద్వారా చికిత్స పొందుతోంది,మెరుగైన వైద్యం కోసం ఎన్డీఏ కార్యాలయంలో వైద్యం సాయం కోసం దరఖాస్తు చేసుకోగా మంజూరైన రూ 4 లక్షల 20 వేల విలువైన ఎల్ ఓ సీ ను 42 వ, డివిజన్ జనసేన పార్టీ అధ్యక్షురాలు తిరుపతి అనూష,52 వ డివిజన్ టీడీపీ అధ్యక్షుడు ఈగల సాంబశివరావు కలిసి చిన్నారి తండ్రికి అందజేశారు.. త్వరితగతిన స్పందించి ఎల్ ఓ సీ ను అందజేసిన ఎమ్మెల్యే సుజనా చౌదరి కు చిన్నారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు....

# మెరుగైన వైద్యం కోసం ఎల్ ఓ సీ అందజేత



**విజయవాడ పశ్చిమ జూన్ 19 :**(వార్తా ప్రభ ప్రతినిధి)ఎమ్మెల్యే సుజనా చౌదరి సౌజన్యంతో ముఖ్యమంత్రి సహాయనిది నుండి మంజూరైన ఎల్ ఓ సీ (లెటర్ ఆఫ్ క్రెడిట్) ను శుక్రవారం ఎన్డీఏ కార్యాలయంలో కూటమి నేతలు అందజేశారు .52 వ డివిజన్, మల్లికార్జున పేటకు చెందిన జీ జయలక్ష్మి (32) ఇటీవల పసికందుకు జన్మనిచ్చింది 3 నెలల ఆ చిన్నారి నాన్-ఇన్వాసివ్ వెంటిలేషన్ (ఎన్ ఐ వి) థెరపీ ద్వారా చికిత్స పొందుతోంది,మెరుగైన వైద్యం కోసం ఎన్డీఏ కార్యాలయంలో వైద్యం సాయం కోసం దరఖాస్తు చేసుకోగా మంజూరైన రూ 4 లక్షల 20 వేల విలువైన ఎల్ ఓ సీ ను 42 వ, డివిజన్ జనసేన పార్టీ అధ్యక్షురాలు తిరుపతి అనూష,52 వ డివిజన్ టీడీపీ అధ్యక్షుడు ఈగల సాంబశివరావు కలిసి చిన్నారి తండ్రికి అందజేశారు.. త్వరితగతిన స్పందించి ఎల్ ఓ సీ ను అందజేసిన ఎమ్మెల్యే సుజనా చౌదరి కు చిన్నారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు....

# ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రై డే పాటించాలి



**విజయవాడ పశ్చిమ జూన్ 19 :**(వార్తా ప్రభ ప్రతినిధి)నగరంలో పెరుగుతున్న దోమల సమస్యను నియంత్రించేందుకు ప్రతి ఇంట్లో ఫ్రైడేను, డ్రై డే గా పాటించాలని విజయవాడ నగరపాలక సంస్థ బయాలజిస్ట్ సూర్యకుమార్ నాయక్ అన్నారు. శుక్రవారం ఉదయం కొత్తపేట పరిసర ప్రాంతాలలో లో ఫ్రైడే డ్రై డే కార్యక్రమం నిర్వహించి ఆ ప్రాంతంలో గల ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బయాలజిస్ట్ సూర్యకుమార్ నాయక్ మాట్లాడుతూ నగరంలో దోమల సమస్యలను నియంత్రించేందుకు విజయవాడ నగరపాలక సంస్థ విస్తృతమైన చర్యలు తీసుకుంటుందని అందులో భాగంగా నగరంలో ఉన్న కాలువల్లో పూడికలు తొలగించి నీటి ప్రవాహం ఎక్కడ ఆగకుండా చూసుకుంటున్నారని, ట్రాక్టర్ మెషిన్ తో బోట్ల సహాయంతో సిబ్బంది కాలువల్లో పర్యటించి గుర్రపుడెక్కలను, వ్యర్థాలను తొలగిస్తున్నారని, సిబ్బంది వెళ్లలేని చోట డ్రోన్ ని పంపించి ఎంఎల్ ఆయిల్స్ స్ప్రే చేసి దోమల లార్వా ఉత్పన్నమవుకుండా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. మరోవైపు నగర పరిధిలో ఫాగింగ్, స్ప్రేయింగ్, మరి కొన్నిచోట్ల దోమల లార్వాని తినే గంబోజియా చాపలను విడుదల చేస్తూ నగరంలో దోమల నియంత్రణకు విస్తృతమైన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఒకవైపు విజయవాడ నగరపాలక సంస్థ చర్యలు తీసుకుంటున్నప్పటికీ ప్రతి ఇంట్లో దోమలు ఉత్పన్నం అవ్వకుండా డ్రైడే పాటించాలని అది ప్రతి శుక్రవారం పాటిస్తే ప్రతి ఇంట్లో దోమల సమస్యలు ఉండవని అన్నారు. ప్రతి శుక్రవారం తమ ఇంట్లో మరియు ఇంటి చుట్టు పరిసరాలలో ఎక్కడ నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని, ముఖ్యంగా తొట్లు, వాడుక లేని బకెట్లు, మగ్గులు, డ్రమ్ములు, పూల కుండీలు, అలా ఏ వస్తువు అయినా వాడుకంలో లేనివి అందులో నీటి నిల్వ ఉండే అవకాశం ఉన్నవి, ప్రతి శుక్రవారం వాటిని గమనించి ఆ నిల్వ ఉన్న నీరుని పారవేస్తే ఇంట్లో దోమల సమస్య తగ్గుతుందని అన్నారు. అజిత్ సింగ్ నగర్ ప్రాంతంలో ఉన్న ప్రజలకు వారి ఇంటి వద్దకు వెళ్లి నీటి నిల్వలు ఎక్కువగా ఉండే అవకాశం ఎక్కడ ఉన్నాయని చూపించి, వాటిని పారేస్తే అందులో లార్వా చచ్చిపోతుందని వారికి అవగాహన కల్పించి ప్రతి శుక్రవారం దీన్ని పాటిస్తే దోమలను శాశ్వతంగా నియంత్రించవచ్చని వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బయాలజిస్ట్ తో పాటు శానిటరీ ఇన్స్పెక్టర్లు మరియు మలేరియా సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# మొబైల్ కోర్ట్ లో జరిమానా విధింపు




**విజయవాడ పశ్చిమ జూన్ 19 :**(వార్తా ప్రభ ప్రతినిధి)ఆరోగ్య సమస్యలు సృష్టిస్తున్న వారిని కార్పొరేషన్ ప్రజారోగ్య విభాగం అధికారులు గుర్తించి మొబైల్ కోర్టులో ప్రవేశపెట్టగా జడ్జి టి. ఎ. ఎస్. ఎస్. ఆర్. ఎ. రిషిక్ విచారించి సమస్యలకు కారణ మైన వారికి జరిమానా విధించారు. సర్కిల్- 1 కార్యాలయంలో శుక్రవారం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో సంచార న్యాయస్థానం నిర్వహించారు. ఈ సందర్భంగా రహదారులపై చెత్త, చెదారం వేసిన వారితో పాటు, రహదారుల పై జంతువులు, పెంపుడు కుక్కలను వదలినవారు, కాలువల్లో వ్యర్థాలు వేసి మురుగుపారుదలకు ఆటంకం కలిగించివారు, డి అండ్ ఓ ట్రేడ్ లైసెన్స్ లేకుండా వ్యాపారం చేసే వారిని గుర్తించి 6 కేసులు నమోదు చేసి వారిని జడ్జ్ ముందు హాజరుపరిచారు. విచారించిన జడ్జి వారికి జరిమాన విధించగా అధికారులు రూ. 2,050/-వసూలు చేశారు. అధికారులు ఏఎంహెచ్1 అన్నపూర్ణ, శానిటరీ సూపర్వైజర్సలు డి సోమరాజు, ఎస్ వి ఎస్ శ్రీధర్, శానిటరీ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ యోగా దినోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన మున్సిపల్ పరిపాలన శాఖ కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్





**విజయవాడ పశ్చిమ జూన్ 19 :**(వార్తా ప్రభ ప్రతినిధి)అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో నిర్వహిస్తున్న యోగాంధ్ర-2026 కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో చేపట్టిన ఏర్పాట్లను మున్సిపల్ పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖ కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్ శుక్రవారం క్షుణ్ణంగా పరిశీలించారు. కార్యక్రమ నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి అత్యున్నత ప్రమాణాలతో ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కార్యక్రమ వేదిక, యోగా సాధన ప్రదేశం, అతిథులు, యోగా సాధకులు, ప్రజల కోసం చేపట్టిన ఏర్పాట్లు, ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్, తాగునీటి సౌకర్యం, పారిశుద్ధ్యం, విద్యుత్, లైటింగ్, వైద్య సేవలు, భద్రత, అగ్నిమాపక ఏర్పాట్లు, మీడియా గ్యాలరీ, కంట్రోల్ రూమ్ తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమానికి హాజరయ్యే వేలాది మంది యోగా సాధకులు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రతి అంశాన్ని ముందస్తుగా సమీక్షించి అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమం ప్రారంభం నుంచి ముగిసే వరకు అన్ని శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి నిరంతర పర్యవేక్షణ నిర్వహించాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం విజయవంతం కావడం ప్రతి శాఖ బాధ్యతగా భావించి, పరస్పర సమన్వయంతో పనిచేయాలని, విజయవాడకు వచ్చే అతిథులకు నగర ప్రతిష్ఠను చాటిచెప్పేలా అన్ని ఏర్పాట్లు ఉండాలని కార్యదర్శి సూచించారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగాంధ్ర కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందేలా అధికారులు నిబద్ధతతో పనిచేయాలని, ఎలాంటి లోపాలకు తావులేకుండా అన్ని ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ పర్యటనలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ మరియు విఎంసి స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ జి లక్ష్మీశ, విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర, జోనల్ కమిషనర్లు కె. షమ్మీ, కె. ప్రభుదాస్, చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె అర్జునరావు, చీఫ్ ఇంజనీర్ ఇంచార్జ్ పి సత్యకుమారి, సిబ్బంది పాల్గొన్నారు.

# మంచినీటిని వధా చేయవద్దు...



**గుడ్లవల్లేరు: జూన్ 19 :**(వార్తా ప్రభ ప్రతినిధి) గ్రామాల్లో మంచినీటిని వధా చేయకుండా స్వచ్ఛమైన తాగునీటిని ప్రజలకు అందించాలని ఎంపీడీఓ ఎండీ ఇమ్రాన్ పిలుపునిచ్చారు. మండలంలోని గాదేపూడి గ్రామంలో ఆయన శుక్రవారం పర్యటించారు. కుళాయిలకు ఎటువంటి లీకేజీ అనేది లేకుండా గ్రామంలో అంతటా తనిఖీ చేసి మరమ్మతులు చేపట్టాలని ఆయన అన్నారు. తాగునీటిలో వాడేటువంటి క్లోరినేషన్ విధానంలో జాగ్రత్త వహించాలని ఆదేశించారు. డోర్ టూ డోర్ చెత్త సేకరణ కార్యక్రమంలో పాల్గొని తడి పొడి చెత్త వేసే విధానాన్ని ఉద్యోగులు, సిబ్బందికి వివరించారు.

# టిడిపి విజయోత్సవ సభలో పాల్గొన్న చేజర్ల టీడీపీ నాయకులు



**చేజర్ల జూన్ 19 (వార్తాప్రభ)** నెల్లూరు జిల్లా ఆత్మకూరు నియోజకవర్గం శ్రీధర్ గార్డెన్స్ లో శుక్రవారం విజయోత్సవ సంబరాలలు జరుపుకోవడం జరిగినది. రాష్ట్ర దేవదాయ ధర్మదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ రెండేళ్లు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్రంలో పేద బడుగు బలహీన వర్గాలకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటూ రాష్ట్ర ప్రజల సంక్షేమం కొరకు అలుపెరగని పోరాటం చేస్తూ అహర్నిశలు కష్టపడుతూ కార్యకర్తలకు ప్రజలకు అండగా ఉంటూ రెండేళ్లు కాలాన్ని పూర్తి విజయవంతంగా చేసినందుకు ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ మహత్తర కార్యక్రమానికి ప్రజలు నిర్వచనం పట్టడం ఇటీవల జరిగిన వర్చువల్ సమావేశంలో రాష్ట్ర ప్రజానీకం సగర్వంగా చాటి చెప్పిన సందర్భంగా తెలిసింది. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ విజయోత్సవ సభకు చేజర్ల మండలం నుండి మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రావి లక్ష్మీనరసారెడ్డి క్లస్టర్ ఇంచార్జ్ రావి కృష్ణారెడ్డి టీడీపీ నాయకులు తూమాటి వీరరాఘవ రెడ్డి బీసీ సెల్ నాయకులు రంపాటి ప్రసాద్ బిఎల్ఏ లు అరవ దామోదర్ రెడ్డి షేక్ నజీర్ ఆత్మకూరు పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణాజిల్లాలో బెల్టు షాపులపై పోలీసుల దాడులు - 9 మంది అరెస్టు.



**మచిలీపట్నం జూన్ 19 :**(వార్తా ప్రభ ప్రతినిధి)ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కృష్ణాజిల్లా వ్యాప్తంగా అక్రమ మద్యం విక్రయాలపై పోలీసులు విస్తృత స్థాయిలో దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా బెల్టు షాపులు నిర్వహిస్తున్న వారిపై చర్యలు తీసుకుని మొత్తం 9 కేసులు నమోదు చేసి 9 మందిని అరెస్టు చేశారు. జిల్లాలోని నవీన్ మిట్టల్ కాలనీ, చిన్నగొల్లపాలెం, అవనిగడ్డ, కోసూరు, చంద్రాల, పోలుకొండ, తాడిగడప, పెద్దఔటుపల్లి గ్రామాల్లో ఈ దాడులు చేపట్టారు. దాడుల సందర్భంగా 17.1 లీటర్ల మద్యం (95 సీసాలు) స్వాధీనం చేసుకున్నారు. అదే విధంగా గుడ్లవల్లేరు, కోడూరు, కూచిపూడి, ఉయ్యూరు ప్రాంతాల్లో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న వారిపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి 6 కేసులు నమోదు చేశారు. అక్రమ మద్యం విక్రయాలు, బహిరంగ మద్యపానాన్ని అరికట్టేందుకు జిల్లాలో ప్రత్యేక నిఘా కొనసాగుతోందని అధికారులు తెలిపారు. చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# శ్రమిస్తే ఫలితాలు




వదలకపోతే బద్ధకము
చేయకపోతే ధైర్యము
దూరం కాదు దరిద్రము
దరి చేరదు ఏ విజయము
కష్టిస్తే ఫలితాలు
తప్పకుండా వరించును
బాగుండును జీవితాలు
సంతోషం ఉదయించును
పోవాలి సోమరితనము
రావాలి చురుకుదనము
చూపితే మంచితనము
అదే కదా గొప్పతనము
శ్రమిస్తే వృథా పోదు
శ్రమ లేక జయము రాదు
ఏమాత్రం లాభమే
నిర్లక్ష్యంలో లేదు

**-గద్వాల సోమన్న,**
ఎమ్మిగనూరు,
సెల్ :9966414580

# రైతాంగ సమస్యల పరిష్కారానికై జూన్ 30న జరిగే ధర్నా ను జయప్రదం చేయండి

**- రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డేగల అప్పలరాజు**




**విజయనగరం,జూన్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రాష్ట్రంలో రైతులు కౌలులు రైతులు ఎదుర్కొంటున్న రైతాంగ సమస్యలపై ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 30వ తారీఖున విజయవాడ ధర్నా చౌక్ దగ్గర జరిగే ధర్నాను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం విజయనగరం జిల్లా కార్యదర్శి డేగల అప్పలరాజు, రైతు సంఘం నాయకులు ఉల్లాకుల నీలకంటేశ్వర యాదవ్ పిలుపునిచ్చారు . విజయనగరం లో అమర్ భవన్ విలేకరుల సమావేశంలో జిల్లా రైతు సంఘం కార్యదర్శి అప్పలరాజు మాట్లాడుతూ రైతాంగం తీవ్ర సంక్షోభం లో ఉందని పంటలు పండగ పంటలు అమ్ముకోలేక ఆర్థికంగా చితికిపోయి అనేకమంది రైతులు అప్పులు ఊపులో కోరుకుపోయారని అప్పులు కట్టలేక అనేక మంది రైతులు ఆత్మహత్య కూడా చేసుకుంటున్నారని తక్షణమే రెండు లక్షల వరకు రైతు రుణాలను మాఫీ చేసి రైతన్న ఆదుకోవాలని అలాగే పకృతి వైపరీత్యాలు వల్ల నష్టపోతున్న రైతాంగాన్ని ఆదుకోవడానికి ఉచిత పంటల బీమా పథకాన్ని కొనసాగించి రైతులు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు తక్షణమే 10లి రైతాంగ సమస్యల పరిష్కారానికై

**జూన్ 30వ తేదీ విజయవాడ లో జరిగే ధర్నా ను జయప్రదం చేయండి**

**డేగల అప్పలరాజు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి**

రాష్ట్రంలో రైతులు కౌలులు రైతులు ఎదుర్కొంటున్న రైతాంగ సమస్యలపై ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 30వ తారీఖున విజయవాడ ధర్నా చౌక్ దగ్గర జరిగే ధర్నాను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం విజయనగరం జిల్లా కార్యదర్శి డేగల అప్పలరాజు, రైతు సంఘం నాయకులు ఉల్లాకుల నీలకంటేశ్వర యాదవ్ పిలుపునిచ్చారు . విజయనగరం లో అమర్ భవన్ విలేకరుల సమావేశంలో జిల్లా రైతు సంఘం కార్యదర్శి అప్పలరాజు మాట్లాడుతూ రైతాంగం తీవ్ర సంక్షోభం లో ఉందని పంటలు పండగ పంటలు అమ్ముకోలేక ఆర్థికంగా చితికిపోయి అనేకమంది రైతులు అప్పులు ఊపులో కోరుకుపోయారని అప్పులు కట్టలేక అనేక మంది రైతులు ఆత్మహత్య కూడా చేసుకుంటున్నారని తక్షణమే రెండు లక్షల వరకు రైతు రుణాలను మాఫీ చేసి రైతన్న ఆదుకోవాలని అలాగే పకృతి వైపరీత్యాలు వల్ల నష్టపోతున్న రైతాంగాన్ని ఆదుకోవడానికి ఉచిత పంటల బీమా పథకాన్ని కొనసాగించి రైతులు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు తక్షణమే 10 లక్షల నష్టపరిహారం అందించి వారి ని ఆదుకోవాలని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి తర్వాత గత రెండు సంవత్సరాలుగా రైతాంగం సంక్షోభంలో కొట్టుమిట్టాడుతుందన్నారు ఎన్నికల ముందు రైతులకు అనేక అహమీలు వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన తరువాత అమలు కాకుండా అటకిక్కాయని విమర్శించారు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు ఉల్లాకుల నీలకంతేశ్వర యాదవ్ మాట్లాడుతూ వ్యవసాయ రంగం వరస నష్టాల పెరిగిన, సాగు ఖర్చులు గిట్టుబాటు ధరలు లేకపోవడం ప్రకృతి వైపరీత్యాల అప్పుల భారం కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎరువులు విత్తనాలు పురుగుల మందు డీజిల్ ధరలను నియంత్రించి సాగు ఖర్చులు తగ్గించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని అదేవిధంగా రైతులకు గిట్టుబాటు ధర హామీ చట్టం తీసుకురావాలని అన్నదాత సుఖీభవ నిధులను ఎకరాకు పదివేలకు పెంచాలని 50 సంవత్సరాలు దాటిన రైతుకు 15 వేలురూపాయలు పెన్షన్ ఇవ్వాలని కౌలు రైతులకు గుర్తింపు కార్డులు అందించి అన్ని విధాన సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని పంట నష్టపోయిన రైతులకు వెంటనే పరిహారం చెల్లించాలని వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్తు నిరంతరాయంగా సరఫరా చేయాలని సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి రైతులకు తగినంత నీరు అందించాలని, వ్యవసాయ యంత్రాలు విత్తనాలు ఎరువులపై అధిక సబ్సిడీలు కల్పించాలని అంతేకాకుండా ఈ డిమాండ్ల సాధన కోసం జూన్ 30వ తారీఖున విజయవాడ ధర్నా చౌక్ వద్ద జరిగే రాష్ట్రస్థాయి ధర్నాను రైతులు కౌలు రైతులు వ్యవసాయ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం సంఘం అధ్యక్ష కార్యదర్శులు కే భీముడు, పురశీ అప్పారావు, తదితరులు పాల్గొన్నారు లక్షల నష్టపరిహారం అందించి వారి ని ఆదుకోవాలని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి తర్వాత గత రెండు సంవత్సరాలుగా రైతాంగం సంక్షోభంలో కొట్టుమిట్టాడుతుందన్నారు ఎన్నికల ముందు రైతులకు అనేక అహమీలు వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన తరువాత అమలు కాకుండా అటకిక్కాయని విమర్శించారు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు ఉల్లాకుల నీలకంతేశ్వర యాదవ్ మాట్లాడుతూ వ్యవసాయ రంగం వరస నష్టాల పెరిగిన, సాగు ఖర్చులు గిట్టుబాటు ధరలు లేకపోవడం ప్రకృతి వైపరీత్యాల అప్పుల భారం కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎరువులు విత్తనాలు పురుగుల మందు డీజిల్ ధరలను నియంత్రించి సాగు ఖర్చులు తగ్గించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని అదేవిధంగా రైతులకు గిట్టుబాటు ధర హామీ చట్టం తీసుకురావాలని అన్నదాత సుఖీభవ నిధులను ఎకరాకు పదివేలకు పెంచాలని 50 సంవత్సరాలు దాటిన రైతుకు 15 వేలురూపాయలు పెన్షన్ ఇవ్వాలని కౌలు రైతులకు గుర్తింపు కార్డులు అందించి అన్ని విధాన సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని పంట నష్టపోయిన రైతులకు వెంటనే పరిహారం చెల్లించాలని వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్తు నిరంతరాయంగా సరఫరా చేయాలని సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి రైతులకు తగినంత నీరు అందించాలని, వ్యవసాయ యంత్రాలు విత్తనాలు ఎరువులపై అధిక సబ్సిడీలు కల్పించాలని అంతేకాకుండా ఈ డిమాండ్ల సాధన కోసం జూన్ 30వ తారీఖున విజయవాడ ధర్నా చౌక్ వద్ద జరిగే రాష్ట్రస్థాయి ధర్నాను రైతులు కౌలు రైతులు వ్యవసాయ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం సంఘం అధ్యక్ష కార్యదర్శులు కే భీముడు, పురశీ అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

# నీట్ రీ-ఎగ్జామినేషన్‌కు కంట్రోల్ రూమ్.



**మచిలీపట్నం జూన్ 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)**నీట్ (యూజీ) రీ-ఎగ్జామినేషన్-2026 నిర్వహణకు సంబంధించి కృష్ణా జిల్లా కలెక్టరేట్‌లో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ డీకే బాలాజి తెలిపారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉన్నత విద్యాశాఖ ఆదేశాల మేరకు నీట్ (యూజీ) రీ-ఎగ్జామినేషన్ ఈ నెల 21వ తేదీన మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5.15 గంటల వరకు జిల్లాలోని రెండు పరీక్షా కేంద్రాల్లో నిర్వహించనున్నారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పర్యవేక్షించేందుకు జూన్ 20, 21 తేదీల్లో కలెక్టరేట్‌లో జిల్లా స్థాయి కంట్రోల్ రూమ్ పనిచేస్తుందని కలెక్టర్ వెల్లడించారు. కంట్రోల్ రూమ్‌కు 08672-252399 ఫోన్ నంబర్ కేటాయించారు.జూన్ 20న ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు, జూన్ 21న ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కంట్రోల్ రూమ్ అందుబాటులో ఉంటుందని తెలిపారు. నీట్ రీ-ఎగ్జామినేషన్‌కు సంబంధించి ఏవైనా సమాచారం, సమస్యలు లేదా అత్యవసర పరిస్థితులు ఎదురైతే కంట్రోల్ రూమ్‌ను సంప్రదించాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

# విద్యా బోధనలో నూతన మెళకువలు అలవర్చుకోవాలి

**డాక్టర్ తమ్మినైనా నారాయణమూర్తి**



**ఇబ్రహీంపట్నం, జూన్ 19(వార్తా ప్రభ ప్రతినిధి):** విద్యా బోధనలో ఉపాధ్యాయులు నూతన మేలుకోలు అలవర్చుకొని విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధన చేయాలని తెలిపారు నిమ్రా విద్యాసంస్థల అకాడమీక్ డైరెక్టర్ డాక్టర్ తమ్మినైనా నారాయణమూర్తి. శుక్రవారం నాడు స్థానిక సెవెంత్ డే పాఠశాలలో ఉపాధ్యాయులకు బోధన మెళకువలు పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో విద్యార్థులకు వేగంగా సులభతరంగా అర్థమయ్యే రీతిలో బోధన చేయాలని సూచించారు... సోషల్ మీడియా వల్ల విద్యావ్యవస్థలో పలు మార్పులు చోటు చేసుకున్నాయని వాటికి అనుగుణంగా బోధన చేయాలని తెలిపారు. విద్యార్థుల ఆలోచన శక్తి కూడా వేగంగా మారుతుందని... దానిని గ్రహించి పలు నూతన పద్ధతులు అలవర్చుకోవాలని తెలిపారు. అనంతరం ఉపాధ్యాయులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పారు. ఈ కార్యక్రమంలో స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఓటరు జాబితా ప్రక్షాళనలో ప్రజల భాగస్వామ్యం కీలకం: టీడీపీ నాయకులు



**చంద్రగిరి, జూన్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చేపట్టిన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఎస్ఆర్) కార్యక్రమంలో భాగంగా చంద్రగిరి నియోజకవర్గంలోని తొండవాడ పంచాయతీలో ఇంటింటి ఓటరు ధృవీకరణ ప్రక్రియ ప్రారంభమైంది. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ఓటర్లకు అవగాహన కల్పించారు.ఓటరు జాబితాను పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేసి, అర్హులైన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని నాయకులు తెలిపారు. గ్రామ కమిటీ అధ్యక్షుడు, సీనియర్ నాయకుడు ఉమాపతి రెడ్డి మాట్లాడుతూ బూత్ లెవల్ ఆఫీసర్లు (బీఎల్ఓలు) ఇంటింటికీ వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాలను అందజేస్తున్నారని చెప్పారు. ప్రతి ఓటరు తమ వివరాలను సరిచూసుకుని ఫారాలను సక్రమంగా నింపి అందించాలని సూచించారు.చంద్రగిరి నియోజకవర్గ టీడీపీ నాయకురాలు పులివర్తి సుధారెడ్డి ఆదేశాల మేరకు బీఎల్ఏలు, బీఎల్ఓలు, పార్టీ కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ ఓటరు జాబితాలో ఎలాంటి పొరపాట్లు లేదా అక్రమాలు చోటుచేసుకోకుండా చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు.తొండవాడ బూత్ కన్వీనర్ పులికంటి మోహన్ రెడ్డి మాట్లాడుతూ, ఓటర్లు తమకు అందిన ఫారాలను బీఎల్ఓలకు నేరుగా లేదా బూత్ లెవల్ ఏజెంట్ల ద్వారా అందజేయవచ్చని పేర్కొన్నారు. డిజిటల్ పరిజ్ఞానం ఉన్నవారు ఆన్‌లైన్‌లో కూడా వివరాలను నమోదు చేసుకునే అవకాశం ఉందన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావడంతో పాటు ఓటరు జాబితా ప్రక్షాళనలో ప్రతి కుటుంబం భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీఎల్ఓ హరిత, టీడీపీ గ్రామ కమిటీ జనరల్ సెక్రటరీ రాఘవేంద్ర, మండల పార్టీ కార్యదర్శి కోదండరామిరెడ్డి, మాజీ వైస్ సర్పంచ్ సుబ్రమణ్యం యాదవ్, సీనియర్ నాయకులు శంకరయ్య యాదవ్, బాలకిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై బూత్ స్థాయి ప్రతినిధులకు శిక్షణా శిబిరం

- అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలి: ఉప కమిషనర్ యు. వెంకట్రాములు
- జూన్ 25 నుండి ప్రారంభం కానున్న ప్రత్యేక సవరణ ప్రక్రియ.. మహాదేవపురంలో అవగాహన సదస్సు





**గాజులరామారం, జూన్ 19, (వార్తాప్రభ) :** సైబరాబాద్ నగరపాలక సంస్థ, కుత్బుల్లాపూర్ మండలం, గాజులరామారం సర్కిల్ పరిధిలో రాబోయే ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని పురస్కరించుకుని శుక్రవారం నాడు మహాదేవపురంలోని శుభమస్తు వివాహ వేడుకల శాల (బ్యాంకెట్ హాల్) లో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన బూత్ స్థాయి ప్రతినిధులకు (ఏజెంట్లకు) ఒక ప్రత్యేక శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. జూన్ 25, 2026 నుండి అధికారికంగా ప్రారంభం కానున్న ఈ ప్రత్యేక సవరణ కార్యక్రమం యొక్క ప్రాముఖ్యతను, నిబంధనలను ప్రధాన శిక్షకులు (మాస్టర్ ట్రైనర్లు) ప్రతినిధులకు క్షుణ్ణంగా వివరించారు. ఈ శిక్షణా శిబిరంలో గాజులరామారం సర్కిల్ ఉప కమిషనర్ (డిప్యూటీ కమిషనర్) మరియు సహాయ ఓటర్ల నమోదు అధికారి యు. వెంకట్రాములు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో రాజకీయ పార్టీల బూత్ స్థాయి ప్రతినిధులు అత్యంత బాధ్యతాయుతంగా, పారదర్శకంగా వ్యవహరించాలని సూచించారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరినీ ఓటరుగా నమోదు చేసేలా చూడటంతో పాటు, తప్పులు లేని మరియు అత్యంత ఖచ్చితమైన ఓటరు జాబితా రూపొందేందుకు అధికారులకు పూర్తి స్థాయిలో సహకరించాలని కోరారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ఎన్నికల విభాగం పర్యవేక్షకులు (ఎలక్షన్ సూపరింటెండెంట్), బూత్ స్థాయి అధికారుల పర్యవేక్షకులు (బి.ఎల్.ఓ సూపర్‌వైజర్లు) మరియు వివిధ రాజకీయ పార్టీల ముఖ్య ప్రతినిధులు పాల్గొన్నారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియకు సంబంధించిన నూతన సాంకేతిక విధానాలు, ఫారాల భర్తీ మరియు పరిపాలనా పరమైన అంశాలపై ఏజెంట్లకు అధికారులు పూర్తి అవగాహన కల్పించారు. ఓటరు జాబితా పారదర్శకతను కాపాడేందుకు ప్రభుత్వ యంత్రాంగం, రాజకీయ పార్టీల ఏజెంట్లు నిరంతరం సమన్వయంతో ముందుకు సాగాలని ఈ సందర్భంగా ఉప కమిషనర్ స్పష్టం చేశారు.

# రోగులకు మరింత మెరుగైన సేవలు..... సూపరింటెండెంట్ లీలా కృష్ణ.



**మచిలీపట్నం జూన్ 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ వల్లభనేని బాలశౌరి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ సూచనలు, సహకారంతో మచిలీపట్నం ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలను మరింత మెరుగుపరిచేందుకు చర్యలు చేపడుతున్నామని ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. లీలా ప్రసాద్ తెలిపారు. శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు .ప్రతిరోజూ సుమారు 1,200 మంది రోగులు ఆసుపత్రికి వస్తుండగా, నెలకు 30 వేల మందికి పైగా వైద్య సేవలు పొందుతున్నారని అన్నారు. ప్రతి నెల 500 మెజర్ శస్త్రచికిత్సలు, 1,000 నుంచి 1,500 వరకు మైనర్ శస్త్రచికిత్సలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసుపత్రి అభివృద్ధి, రోగులకు మెరుగైన సౌకర్యాల కల్పన, పరిశుభ్రత నిర్వహణ అంశాలపై మంత్రి కొల్లు రవీంద్ర ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని అన్నారు. ఎంపీ వల్లభనేని బాలశౌరి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ సూచనల మేరకు ఆసుపత్రిలో అవసరమైన మెరుగుదల చర్యలు చేపడుతున్నామని వివరించారు.ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం తమ ప్రధాన లక్ష్యమని, పేషెంట్ల పట్ల నిర్లక్ష్యాన్ని సహించబోమని స్పష్టం చేశారు. సానిటేషన్, పరిశుభ్రత, రోగుల సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు.

# పీఎం-వీబీఆర్‌వై కింద శ్రీసిటీలో నూతన ఉద్యోగులకు నియామక పత్రాల పంపిణీ






**శ్రీసిటీ, జూన్ 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కేంద్ర కార్మిక మరియు ఉపాధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి వికసిత భారత్ రోజ్‌గార్ యోజన పథకం కింద శ్రీసిటీలోని ట్రిపుల్ ఐటీ ఆడిటోరియంలో శుక్రవారం సాయంత్రం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పై పథకం కింద ఎంపికైన నూతన ఉద్యోగులకు నియామక పత్రాలను అందజేశారు. కార్యక్రమానికి శ్రీసిటీ వైస్ ప్రెసిడెంట్ (కస్టమర్ రిలేషన్స్) సి.రమేష్ కుమార్, ట్రిపుల్ ఐటీ రిజిస్ట్రార్ డా. దివ్య బ్రహ్మం, తిరుపతి ప్రాంతీయ ప్రావిడెంట్ ఫండ్ కమిషనర్-2 సతీష్ కుమార్, డిప్యూటీ లేబర్ కమిషనర్ సురేష్ కుమార్ తదితరులు హాజరయ్యారు. ఇందుకు సంబంధించి ఈ రోజు న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో నిర్వహించిన ప్రధాన కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోడీ రూ.2,400 కోట్ల ప్రోత్సాహకాలను 15 లక్షల మందికి పైగా లబ్ధిదారులకు విడుదల చేశారు. ఈ కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా 200 కేంద్రాల్లో ప్రత్యక్ష ప్రసారం చేయగా, శ్రీసిటీ కూడా వాటిలో ఒకటిగా నిలిచింది. ఈ సందర్భంగా రమేష్ కుమార్ మాట్లాడుతూ పీఎం-వీబీఆర్‌వై పథకాన్ని ప్రశంసించారు. శ్రీసిటీలో 43కు పైగా పరిశ్రమలు ఈ పథకం పరిధిలో ఉన్నాయని తెలిపారు. సతీష్ కుమార్ మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా 3.5 కోట్లకు పైగా ఉద్యోగాల సృష్టికి ఈ పథకం దోహదపడుతుందని చెప్పారు. నెలకు రూ.1 లక్ష వరకు వేతనం పొందే తొలి ఉద్యోగులకు రూ.15 వేల వరకు ఆర్థిక ప్రోత్సాహకం రెండు విడతల్లో పీఎఫ్ ఖాతాల్లో జమ అవుతుందని వివరించారు. అదనపు ఉద్యోగాలను కల్పించే యజమానులకు నెలకు రూ.3 వేల వరకు ప్రోత్సాహకం అందజేస్తారని తెలిపారు. ఈ పథకంలోని ప్రధాన అంశాలను మధుసూదన రావు వివరించారు. లబ్ధిదారులు, కంపెనీ ప్రతినిధులు తమ అభిప్రాయాలను పంచుకుంటూ పథకం ప్రయోజనాలను వ్యక్తం చేశారు. కార్యక్రమంలో 150 మందికి పైగా యజమానులు, పరిశ్రమల ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు. పథకం కింద 85 మందికి పైగా యువతకు ఉద్యోగాలు లభించగా, లాంఛనంగా 25 మందికి నియామక పత్రాలను అందజేశారు.

# బీసీల జనాభా పెరిగినా రిజర్వేషన్లు ఎందుకు పెరగలేదు?" - యాదవ సేవా సంఘం ప్రశ్న



**తిరుపతి, జూన్ 19 :(వార్తా ప్రభ ప్రతినిధి):** బీసీలకు అమలవుతున్న రిజర్వేషన్ల విషయంలో ప్రభుత్వం అన్యాయం చేస్తోందని వాసవదేవ యాదవ సేవా సంఘం ప్రధాన కార్యదర్శి ఈతమాకుల హేమంతకుమార్ యాదవ్ ఆరోపించారు. ఈ మేరకు శుక్రవారం తిరుపతిలో బీసీల సమస్యలపై వినుతల స్వీకరించేందుకు విచ్చేసిన ఏపీ బీసీ డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజాన్ మిశ్రా కు వాసుదేవ యాదవ్ సేవా సంఘం ఆధ్వర్యంలో సంఘం నాయకులు వినతి పత్రం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీల విద్య, ఉద్యోగ, రాజకీయ రిజర్వేషన్లు 27 శాతం నుంచి 44 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. చట్టసభల్లో బీసీలకు తగిన ప్రాతినిధ్యం కల్పించకపోవడం వల్ల వారి హక్కులు దెబ్బతింటున్నాయని అన్నారు.అంబేద్కర్ రాజ్యాంగం ప్రకారం 2004 నాటికి బీసీలకు 93 కులాల ప్రాతినిధ్యం ఉండగా, ప్రస్తుతం అది 145 కులాలకు పెరిగిందని తెలిపారు. అయినప్పటికీ రిజర్వేషన్ల శాతం పెంచకపోవడం వల్ల అనేక వర్గాలు నష్టపోతున్నాయని పేర్కొన్నారు.స్వతంత్ర భారతదేశంలో బ్రిటీష్ పాలన కాలం నుంచే బీసీలకు అవకాశాలు కల్పించే ప్రయత్నాలు జరిగినప్పటికీ, ప్రస్తుతం వారి జనాభా నిష్పత్తికి అనుగుణంగా రిజర్వేషన్లు అమలు కావడం లేదని విమర్శించారు. బీసీ కులాలపై జరుగుతున్న దాడులను ప్రభుత్వం అరికట్టాలని, ఎస్సీ, ఎస్టీ తరహాలో బీసీ రక్షణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న కులగణనలో బీసీలకు 33 శాతం రిజర్వేషన్, మహిళలకు ప్రత్యేక ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు. రాష్ట్రంలో బీసీల ఎదుగుదలకు అనుకూల విధానాలు అమలు చేసి సామాజిక న్యాయం సాధించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. కలెక్టర్ కార్యాలయంలో అర్జీలు ఇచ్చిన వాసుదేవ యాదవ సేవా సంఘం నాయకులు ఈతమాకుల హేమంతకుమార్ యాదవ్,వెంకట రామచంద్ర యాదవ్, చింతాబరణి యాదవ్,జల్లి తులసీ యాదవ్, బిడ్డల ఆనంద యాదవ్, ఈశ్వర యాదవ్ , శంకర్ యాదవ్, సత్తుమదుసుదన్ యాదవ్,సంఘ సభ్యులు, నాయకులు మరియు వివిధ బీసీ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఓటు నమోదు ప్రక్రియను పరిశీలించిన క్లస్టర్ ఇంచార్జ్ దేవినేని



**కంకిపాడు జూన్ 19 (వార్త ప్రభ, ప్రతినిధి)** మండల కేంద్రమైన కంకిపాడులోని 181,187,179,15 బూతులు పరిధిలోని ఎస్. ఐ. ఆర్ నమోదు ప్రక్రియని తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ దేవినేని రాజా పరిశీలించారు. బూతు లెవల్ ఏజెంట్లు, బూత్ లెవెల్ ఆఫీసర్లు ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్ నమోదు ప్రక నమోదు విధానాన్ని పరిశీలించారు. బిఎల్ఎ, బి ఎల్ ఓల విధివిధానాలు తెలుసుకున్నారు. ఓటర్ నమోదు ప్రక్రియలో ఎదురవుతున్న సమస్యలు, వాటికి పరిష్కారం వివరాలు అడిగారు. ఈ సందర్భంగా రాజా మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సానుభూతి ఓట్లు మిస్ అవకుండా ఓటు నమోదు నిర్వహిస్తే ఎన్నికల్లో కూటమి విజయం సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో కో క్లస్టర్ పులి శ్రీనివాసరావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు నాగేశ్వరరావు, యూనిట్ ఇన్చార్జులు కాకుమాను రమేష్, వీరంకి శ్యాము, షేక్ బాజీ, రమణ, తిరుపతిరావు, బిఎల్ఏలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలి : దుండ్ర కుమారస్వామి



**హైదరాబాద్ :జూన్ 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)** దేశవ్యాప్తంగా బీసీల సమస్యల పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం వెంటనే ప్రత్యేక బీసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు దుండ్ర కుమారస్వామి డిమాండ్ చేశారు. కాచిగూడలో నిర్వహించిన కుల సంఘాల అఖిలపక్ష సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ దళ్ దక్షిణ రాష్ట్రాల కోఆర్డినేటర్ సత్తార్ కుర్మారావు, యాదవ సంఘం నాయకుడు మణి యాదవ్, మహిళా విభాగం నాయకులు తదితరులు పాల్గొన్నారు. దశాబ్దాలుగా బీసీలు ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాల్లో వెనుకబడటానికి కేంద్ర ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరే ప్రధాన కారణమని కుమారస్వామి విమర్శించారు. ఎన్నో ఏళ్ల పోరాటం అనంతరం కూడా జనగణనలో ఓబీసీ కులాల వారీగా లెక్కింపు చేపట్టకపోవడం బీసీల పట్ల అన్యాయమని పేర్కొన్నారు. అదే విధంగా ప్రత్యేక బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయకపోవడం కూడా కేంద్రం నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు. ప్రత్యేక బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు, జనగణనలో కుల గణన సాధించే వరకు ఉద్యమం ఆగదని కుమారస్వామి స్పష్టం చేశారు. అవసరమైతే జాతీయ స్థాయిలో ఉద్యమాన్ని ఉద్ధృతం చేసి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామని తెలిపారు. బీసీలు రాజకీయంగా బలోపేతం అయినప్పుడే వారి సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. సత్తార్ కుర్మారావు ఆధ్వర్యంలో త్వరలో దక్షిణ రాష్ట్రాల పర్యటన చేపట్టి ఉద్యమాన్ని మరింత విస్తృతం చేస్తామని వెల్లడించారు.

## ఈసీసీస్ సికింద్రాబాద్ షేర్ హోల్డర్ డి మ్ స్ కుమార్ కుటుంబానికి డి సి ర్ జి చెక్ అందజేత



**భద్రాద్రి కొత్తగూడెం జూన్ 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కేటీపీస్ లో కమర్షియల్ సూపర్‌వైజర్‌గా విధులు నిర్వహిస్తూ అనారోగ్య కారణాలతో మృతి చెందిన డి మ్ స్ కుమార్ కుటుంబానికి ఈసీసీస్ సికింద్రాబాద్ ఆధ్వర్యంలో ఎంబీఫ్ చెక్ అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈసీసీస్ సికింద్రాబాద్‌లో సభ్యులుగా ఉన్నందున, వారి పేరుపై ఉన్న జనరల్ లోన్ మరియు స్పెషల్ లోన్ కలిపి రూ.10,34,120/- మొత్తాన్ని సొసైటీ పూర్తిగా మాఫీ చేసిందని అన్నారు ఎంబీఫ్ అమౌంట్ రూ.4,38,834/- మరియు డి సి ర్ జి అమౌంట్ రూ.13,34,110/- కలిపి మొత్తం రూ.17,72,944/- విలువైన చెక్కును నామినీ దాసరి పద్మజకి ఇవ్వడం జరిగిందని అన్నారుఈ కార్యక్రమంలో ఏ ఓ రాజేంద్ర బాబు డివిజనల్ ప్రెసిడెంట్ ఖాజా . ఏ ఐ పాషా , డైరెక్టర్ అంజి యాదవ్ వెంకటేశ్వర్లు రామారావు పుల్లయ్య, పవన్, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం నింపారు

## క్రాంతి కుమార్ ది ముమ్మాటికీ పోలీసుల హత్యే

**మంద నాగమల్లేశ్వరరావు**



**ఇబ్రహీంపట్నం, జూన్ 19 (వార్తా ప్రభ ప్రతినిధి):** విజయవాడ నగరంలో మాదిగ యువకుడు పేరుపోగు క్రాంతి కుమార్ మృతి ముమ్మాటికి పోలీసుల కుల దృహంకార హత్యని,మూడు నెలలుగా పోలీసులు స్టేషన్కు పిలిపించి చిత్రహింసలకు గురి చేయడం మానవ హక్కుల ఉల్లంఘన గానే మేము పరిగణిస్తున్నాం.ప్రజలకు రక్షణ కల్పించాల్సిన పోలీసులే ఈ విధంగా వ్యవహరించడం చాలా బాధాకరమైన విషయం. తన మరణానికి కృష్ణలంక సీఐ నాగరాజు కారణం అని ఒక సెల్ఫీ వీడియోలో క్రాంతికుమార్ మాట్లాడిన మాటలు దళిత సమాజాన్ని తీవ్ర ఆందోళనకు గురి చేస్తున్నాయి. ఎస్సీ వర్గానికి చెందిన యువకుడు నిరంతరం పోలీసుల వేధింపుల వల్లే ప్రాణాలు కోల్పోవడం సాధారణ విషయం గా చూడలేమని,ఇది కేవలం ఒక మరణం కాదని, కుల దురహంకారం, అధికార దుర్వినియోగం అణగారిన వర్గాల పట్ల పోలీసులకు ఉన్న వివక్షత కనపడు తుంది. పేరు పోగు క్రాంతి కుమార్ మరణం పై ప్రభుత్వం పూర్తిస్థాయి సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు కూడా నమోదు చేయాలని, క్రాంతికుమార్ మృతికి అసలు కారణం ఏమిటి? ప్రజల్లో ఎందుకు ఇంత అనుమానం ఇంతవరకు ప్రభుత్వం ఎందుకు స్పందించలేదు? చట్టం,న్యాయం అందరికీ ఒకేలా ఉండేలా ప్రభుత్వాలు వ్యవహరించాలని, భవిష్యత్తులో దళితులకు మరియు ఏ వర్గ సామాన్యులకు ఇలాంటి సంఘటనలు జరగకుండా, క్రాంతి కుమార్ మరణ విషయంలో నిజ నిజాలు వెలుగులోకి రావాలి, బాధ్యులను కఠినంగా శిక్షించాలి అని దళిత జనశక్తి రాష్ట్ర కన్వీనర్ మంద నాగమల్లేశ్వరరావు డిమాండ్ చేస్తున్నారని తెలిపారు.

# బాధితులకు ఆత్మీయ సేవలు!!

- మహిళా బాధితులకు వేగంగా, పారదర్శకంగా న్యాయం జరగాలి
- రిసెప్షన్ కేంద్రాన్ని పరిశీలించి, సిబ్బందికి సూచనలు
- ఫిర్యాదు నుండి చార్జ్‌షీట్ వరకు.. ప్రతి అంశం ఆన్‌లైన్‌లో నమోదు కావాలి
- కౌన్సెలింగ్ ద్వారా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి
- పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి






**పెద్దపల్లి/గోదావరిఖని: జూన్ 19 (వార్తాప్రభ ప్రతినిధి)** వార్షిక తనిఖీల్లో భాగంగా పెద్దపల్లి జోన్ మహిళా పోలీస్ స్టేషన్‌ను పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. డీసీపీ స్టేషన్‌లోని పలు విభాగాలను క్షుణ్ణంగా పరిశీలిస్తూ, రిసెప్షన్ కేంద్రాన్ని సందర్శించి అక్కడ పనిచేసే సిబ్బందితో ముచ్చటించారు. స్టేషన్‌కు వచ్చే బాధితుల పట్ల ఆత్మీయతతో, తమ సొంత కుటుంబ సభ్యులుగా భావించి మర్యాదపూర్వకంగా సేవలు అందించాలని సిబ్బందికి హితవు పలికారు. రిసెప్షన్ రికార్డులతో పాటు ఇతర రికార్డుల నిర్వహణ తీరును గమనించారు. ఫిర్యాదు నమోదు చేసినప్పటి నుండి చార్జ్‌షీట్ దాఖలు చేసే వరకు ప్రతి విషయాన్ని ఆన్‌లైన్‌లో ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని ఆదేశించారు. నిర్ణీత గడువులోగా దర్యాప్తును ముగించి నిందితులను కోర్టు ముందు హాజరుపరచాలని స్పష్టం చేశారు. మహిళలకు సంబంధించిన కేసుల పురోగతిని సమీక్షిస్తూ, బాధితులకు వేగంగా, పారదర్శకంగా న్యాయం జరిగేలా చూడాలన్నారు. స్టేషన్‌కు వచ్చేవారి సమస్యలను ఓపికగా విని, ఇరు వర్గాల కుటుంబ సభ్యులను పిలిపించి కౌన్సెలింగ్ ద్వారా భరోసా కల్పించాలని కోరారు. కుటుంబ కలహాల కేసుల్లో భార్యాభర్తల మధ్య విభేదాలు ఉంటే, విడిపోవడం వల్ల వచ్చే నష్టాలను వారికి వివరించాలని చెప్పారు. సర్దుకుపోతేనే సంసారం సాఫీగా సాగుతుందని, చిన్న సమస్యలకే కోర్టుల చుట్టూ తిరిగి జీవితాలను నష్టం చేసుకోవద్దని అవగాహన కల్పించాలన్నారు. ఒకరినొకరు అర్థం చేసుకుంటేనే జీవితం సుఖమయంగా ఉంటుందని, కౌన్సెలింగ్ ద్వారా సమస్యల పరిష్కారానికి గట్టిగా కృషి చేయాలని సూచించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో పెద్దపల్లి ఏసీపీ జి.కృష్ణ, ఇన్‌స్పెక్టర్ రమేష్ బాబు, మహిళా ఎస్ఐ రాజమణి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# చలో జూన్-21 డిండిచింతపల్లి

- తెలంగాణ ఉద్యమకారుల బహిరంగ సభ, స్థూప ఆవిష్కరణ కార్యక్రమానికి తరలిరండని
- టియుజేఏసి రాష్ట్ర మహిళా విభాగం నాయకురాలు సన్వాల సుచెరిత పిలుపు.





**జవహర్ నగర్, జూన్ 19:(వార్త ప్రభ)** బాబు జగ్జీవన్ రావు, అంబేద్కర్ విగ్రాహాల ముందు టియుకెయు ఖాజీపేట సింగర్ రాజేష్ అధ్యక్షతన పోస్టర్, కరపత్రాల ఆవిష్కరణ.పాల్గొన్న మాజీ ప్రజాప్రతినిధులు దొంతగాని శాంతి కోటేష్ గౌడ్, బి. సతీష్ గౌడ్, సుబ్రమణ్యం మరియు మహిళా కాంగ్రెస్ అనంత లక్ష్మీ, బీఎస్పీ బిర్రు యాకస్వామి, జర్నలిస్ట్ కొన్నెవేణు తదితరులు.అమరవీరుల త్యాగాల యాదిలో కల్వకుర్తి, వంగూర్ మండలం, డిండిచింతపల్లి గ్రామంలో జూన్-21న జరిగే అమరవీరుల స్మారక స్థూప ఆవిష్కరణను, జరుగబోయే బారీ ప్రదర్శన, బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ టియుకెవి ఖాజీపేట సింగర్ రాజేష్ అధ్యక్షతన శుక్రవారం రోజు 2026, జూన్-19, స్థానిక కీసర సర్కిల్, జవహర్ నగర్ జీహెచ్ఎంసీ, బాలాజీనగర్, బాబు జగ్జీవన్ రావు, అంబేద్కర్ విగ్రహాల ముందు టియుజేఏసి పోస్టర్, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈపై కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు దొంతగాని కోటేష్ గౌడ్, బింగి సతీష్ గౌడ్, సుబ్రమణ్యం, కాంగ్రెస్ మహిళా అనంతలక్ష్మి, బీఎస్పీ బిర్రు యాకస్వామి, ఇఫ్టూ షేక్ షావలి, సిఎంఎస్ అల్లూరి సావిత్రి, జర్నలిస్ట్ కొన్నెవేణు, బిజిలీ టివి రవీందర్, పిఓడబ్ల్యూ (విముక్తి) పెర్క సునీత, రాములు, బిజిలీ టివి రవీందర్ తదితరులు పాల్గొన్న వారిలో ఉన్నారు. తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమకారులతోపాటు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయావల్సిందిగా తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ(టియుజేఏసి) రాష్ట్ర మహిళా విభాగం నాయకురాలు సన్వాల సుచెరిత పిలుపునిచ్చారు. గత బీఆర్ఎస్ కేసీఆర్ ప్రభుత్వంలో మోసపోయిన ప్రజలు, ఉద్యమకారులు, మరోసారి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కెకె కమిటీ ద్వారానైన పరిష్కారానికి చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికైన రేవంత్ రెడ్డి తన వంగూర్ మండల కేంద్రం, డిండి చింతపల్లి గ్రామంలో జూన్-21 న జరిగే బహిరంగ సభ, స్థూప ఆవిష్కరణ సందర్భంగా ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీల అమలులో బాగంగా న్యాయమైన, ప్రజాస్వామికమైన ఉద్యమకారుల డిమాండ్లను పరిష్కరించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ప్రజల వలసలు, ఆత్మహత్యలు, నిరుద్యోగం, దారిద్ర్యం లాంటి సమస్యల సతమౌతం అవుతున్న మహబూబ్ నగర్, నాగర్ కర్నూలు జిల్లాల ప్రజలకు తాగు నీరు, సాగునీరు, విద్య, ఉపాది, అవకాశాలు కల్పించాలని కోరారు. ఖాజీపేట సింగర్ రాజేష్ ఆలపించిన ఉద్యమ అమరవీరుల పాటలు ఎంతో ఉత్తేజాన్ని ఇచ్చాయి. వికలాంగులకాలనీలోజవహర్ నగర్ వికలాంగుల కాలనీ మైసయ్య అధ్యక్షతన పోస్టర్, కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. దక్షిణ భారత దేశ రాజకీయ సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షుడు మహ్మద్ రషీద్ ద్రావిడ ముఖ్య అథితిగా పాల్గొని ప్రసంగించారు. నిజమైన తెలంగాణ స్వాభిమానం, అస్థిత్వం, ఆత్మగౌరవం కోసం అమరవీరుల సాక్షిగా మరో పోరాటాన్ని పార్టీలకు, జెండాలకు అతీతంగా పోరాడావల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.

# ఆత్మకూరులో రూ.14.90 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం

- అమృత్ 2.0 పథకం కింద తాగునీటి, మౌలిక వసతుల అభివృద్ధి పనులను ప్రారంభించిన మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి
- మాస్టర్ ప్లాన్ ప్రకారం ఆత్మకూరు మున్సిపాలిటీని వేగంగా అభివృద్ధి చేస్తున్నాం : మంత్రి ఆనం





**ఆత్మకూరు జూన్ 19 ( వార్తాప్రభ)** ఆత్మకూరు పట్టణాన్ని ఆధునిక మౌలిక వసతులతో అభివృద్ధి చేసి ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని పేరారెడ్డిపల్లి వద్ద అమృత్ 2.0 పథకం కింద చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పట్టణ ప్రజలకు సురక్షితమైన తాగునీటి సరఫరా అందించేందుకు రూ.8.98 కోట్ల వ్యయంతో నీటి సరఫరా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు.ఇందులో భాగంగా 2.0 ఎంఎల్‌డీ సామర్థ్యంతో వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ (డబ్ల్యూటీపీ) 750 కిలోలీటర్ల సామర్థ్యంతో గ్రౌండ్ లెవల్ సర్వీస్ రిజర్వాయర్ (జీఎల్ఎస్ఆర్) నిర్మాణం చేపడుతున్నామని చెప్పారు.ఈ పనులు పూర్తయిన తర్వాత 1,500 కుటుంబాలకు కొత్త తాగునీటి కనెక్షన్లు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు.అదేవిధంగా బలహీన వర్గాల కాలనీల్లో మౌలిక వసతుల కల్పన కోసం రూ.3.87 కోట్లతో ప్రత్యేక అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. ఈ పనుల ద్వారా 1,471 గృహాలకు తాగునీటి కనెక్షన్లు కల్పించడంతో పాటు కొత్త పైప్‌లైన్లు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు.ఆత్మకూరు చెరువు పునరుద్ధరణకు రూ.2.10 కోట్లతో ప్రత్యేక పనులు చేపడుతున్నామని చెరువు అభివృద్ధి ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు పట్టణ సౌందర్యం మరింత పెరుగుతుందని మంత్రి పేర్కొన్నారు.పట్టణ రవాణా సౌకర్యాల మెరుగుదలకు రూ.8 కోట్లతో ఆత్మకూరు బైపాస్ నాలుగు లైన్ల రహదారి నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. అలాగే మున్సిపాలిటీ పరిధిలో సీసీ రోడ్ల నిర్మాణానికి మరో రూ.2 కోట్లు మంజూరయ్యాయని త్వరలోనే ఆ పనులను కూడా ప్రారంభిస్తామని చెప్పారు.రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన మాస్టర్ ప్లాన్ ప్రకారం ఆత్మకూరు మున్సిపాలిటీని వేగవంతంగా అభివృద్ధి చేస్తున్నామని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు తాగునీరు రహదారులు పారిశుధ్య సదుపాయాలను మరింత మెరుగుపరచేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మున్సిపల్ అధికారులు వివిధ శాఖల అధికారులు స్థానిక నాయకులు మరియు ప్రజలు పాల్గొన్నారు. మాట్లాడుతూ పట్టణ ప్రజలకు సురక్షితమైన తాగునీటి సరఫరా అందించేందుకు రూ.8.98 కోట్ల వ్యయంతో నీటి సరఫరా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు.ఇందులో భాగంగా 2.0 ఎంఎల్‌డీ సామర్థ్యంతో వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ (డబ్ల్యూటీపీ), 750 కిలోలీటర్ల సామర్థ్యంతో గ్రౌండ్ లెవల్ సర్వీస్ రిజర్వాయర్ (జీఎల్ఎస్ఆర్) నిర్మాణం చేపడుతున్నామని చెప్పారు.ఈ పనులు పూర్తయిన తర్వాత 1,500 కుటుంబాలకు కొత్త తాగునీటి కనెక్షన్లు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు.అదేవిధంగా బలహీన వర్గాల కాలనీల్లో మౌలిక వసతుల కల్పన కోసం రూ.3.87 కోట్లతో ప్రత్యేక అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. ఈ పనుల ద్వారా 1,471 గృహాలకు తాగునీటి కనెక్షన్లు కల్పించడంతో పాటు కొత్త పైప్‌లైన్లు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు.ఆత్మకూరు చెరువు పునరుద్ధరణకు రూ.2.10 కోట్లతో ప్రత్యేక పనులు చేపడుతున్నామని చెరువు అభివృద్ధి ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు పట్టణ సౌందర్యం మరింత పెరుగుతుందని మంత్రి పేర్కొన్నారు.పట్టణ రవాణా సౌకర్యాల మెరుగుదలకు రూ.8 కోట్లతో ఆత్మకూరు బైపాస్ నాలుగు లైన్ల రహదారి నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. అలాగే మున్సిపాలిటీ పరిధిలో సీసీ రోడ్ల నిర్మాణానికి మరో రూ.2 కోట్లు మంజూరయ్యాయని, త్వరలోనే ఆ పనులను కూడా ప్రారంభిస్తామని చెప్పారు.రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన మాస్టర్ ప్లాన్ ప్రకారం ఆత్మకూరు మున్సిపాలిటీని వేగవంతంగా అభివృద్ధి చేస్తున్నామని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు.ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు తాగునీరు రహదారులు పారిశుధ్య సదుపాయాలను మరింత మెరుగుపరచేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు మున్సిపల్ అధికారులు వివిధ శాఖల అధికారులు స్థానిక నాయకులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

# కబ్జా కోరల్లోకి ప్రభుత్వ స్థలం

**సడక్ రోడ్డులో ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించిన ప్రబుద్ధుడు**

**అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికుల విజ్ఞప్తి**



**ఇబ్రహీంపట్నం, జూన్ 19(వార్తా ప్రభ ప్రతినిధి):** ప్రభుత్వ స్థలాలు ఖాళీగా కనిపిస్తే కోరలు విసురుతున్నారు కబ్జాదారులు. ముఖ్యమంత్రి, యువనేత లోకేష్ సెంటు కబ్జా చేసిన సహించేది లేదని ఒకపక్క చెప్తుంటే.. మరోపక్క యదేక్షగా ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేస్తే అధికారులకు అది కనిపించడం లేదు. సేకరించిన సమాచారం ప్రకారం ఇబ్రహీంపట్నం సడక్ రోడ్ గత టిడిపి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పేదలకు 1.1/2 సెంట్లు ఇళ్ల స్థలాలు కేటాయించారు. తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం మిగిలిన స్థలాన్ని పేదలకు పంచారు. ఇందులో కొంత కామన్ స్థలాన్ని అవసరాలకు వినియోగించేందుకు వదిలారు. దీనిని ఆసరాగా తీసుకొని ప్రబుద్ధుడు కామన్ స్థలాన్ని ఆక్రమించి బడ్డీ ఏర్పాటు చేశాడు... నెమ్మదిగా మిగతా మొత్తం స్థలాన్ని ఆక్రమించేందుకు పన్నాగం పన్నాడు... తుది దశలోనే రెవెన్యూ అధికారులు అడ్డుకొని అతనిపై కఠిన చర్యలు తీసుకుంటే తప్ప ఇలాంటి కబ్జాలకు అడ్డుకంట పడదు అని స్థానిక విజ్ఞప్తి చేస్తున్నారు.

# నేడు విద్యుత్ సరఫరా లో అంతరాయం.

**యాప్రాల్ ఏఈ శ్రీనివాస్.**



**జవహర్ నగర్, జూన్ 19:(వార్తా ప్రభ)** చెట్ల కొమ్మల కత్తిరింపు, మరమ్మత్తుల కారణంగా శనివారం విద్యుత్ సరఫరా లో అంతరాయం కలుగుతుందని యాప్రాల్ ఏఈ శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 33 కేవీ యాప్రాల్ సబ్ స్టేషన్ నుండి వెలువడే 11 కేవీ బార్పిపేట ఫీడర్ లో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు సామల లక్ష్మి నగర్, విల్లా స్ప్రింగ్, వెంకుస్ ఎస్టేట్, గృహతార, ప్రియ దర్శని, గ్రీన్‌వుడ్ ఎస్టేట్, ఓం శ్రీ, ఫర్చున్, ప్రాంతాలలో.... 33కేవీ జనప్రియ సబ్ స్టేషన్ నుండి వెలువడే 11కేవీ కౌకూర్ ఫీడర్ లో మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు సామల లక్ష్మి కాలనీ, ప్రశాంత్ విహార్, ధరణి ఎన్‌క్లేవ్, మల్లా రెడ్డి కాలనీ, హరిజన్ బస్తీ, కుమార్ బస్తీ, రెడ్డి కాలనీ, జేకే ఆర్కేడ్, జనప్రియ, విల్లా ఆర్చిడ్, సురభి ఎన్‌క్లేవ్,శ్రీరాం కాలనీ, ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో ఆటంకం కలుగుతుందని వినియోగదారులు సహకరించాలని కోరారు.

## కార్పొరేట్ , ప్రైవేట్ స్కూల్స్ లో నిబంధనలకు విరుద్ధంగా బుక్స్ - యూనిఫాం అమ్మకాల దందా అరికట్టాలి- ఎస్ఎఫ్ఐ డిమాండ్




**ఇబ్రహీంపట్న, జూన్ 19(వార్తా ప్రభ ప్రతినిధి):** అధిక ధరకు పుస్తకాలు అమ్ముతున్న, అధిక ఫీజులు వసూళ్లు చేస్తున్న కార్పొరేట్ మరియు ప్రైవేట్ పాఠశాలను ఎస్ఎఫ్ఐ నాయకులు పరిశీలించడం జరిగింది. మండలం లో చైతన్య మరియు ఎన్ఆర్ఐ పాఠశాలల్లో అధికంగా పుస్తకాలు, యూనిఫర్ స్టాక్ పెట్టి అమ్ముతున్న పాఠశాల ఎదుట ఎస్ఎఫ్ఐ నాయకులు ధర్నా నిర్వహించడం జరిగింది. సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి సిహెచ్ వెంకటేశ్వరరావు, ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి ఎం.మహేష్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా కార్పొరేట్ , ప్రైవేటు స్కూల్లలో నిబంధనలకు విరుద్ధంగా బుక్స్ యూనిఫాం అమ్మకాలను విపరీతంగా చేస్తు విద్యా హక్కు చట్టానికి తూట్లు పొడుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు , గత వారం రోజులుగా ఎస్ఎఫ్ఐ నాయకత్వం ప్రతి స్కూలుకి వెళ్లి పుస్తకాలు అమ్మడానికి వ్యతిరేకంగా ఆందోళన నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అందులో భాగంగా ఇబ్రహీంపట్నం మండలంలో ఈరోజు అన్ని స్కూల్స్ పర్యవేక్షించి అన్ని ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలల్లో అధిక ధరకు పుస్తకాలు అమ్మడం జరుగుతుందని అన్నారు. వెంటనే విద్యాశాఖ అధికారులు స్పందించి పుస్తకాలు అమ్మకాలను అక్రమ అధిక ఫీజు వసూళ్లను అరికట్టాలని వారి డిమాండ్ చేశారు. అధిక ఫీజులు వసూలు చేస్తున్న యాజమాన్యంపై ఇప్పటివరకు చర్యలు తీసుకోకపోవడం దారుణమని వెంటనే జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించి ఇబ్రహీంపట్నంలోని కార్పొరేట్ మరియు ప్రైవేట్ స్కూళ్ల ఫీజుల దందాని ఆపాలని వారి డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సిహెచ్ వెంకటేశ్వరరావు, ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు,సిఐటియు జిల్లా నాయకులు ఎం.మహేష్ ఇబ్రహీంపట్నం మండల ఎస్ఎఫ్ఐ నాయకులు హర్ష, సురేష్, నాగసాయి, రాజేష్, వినయ్, వంశీ తదితరులు పాల్గొన్నారు

# 'చదువే భవిష్యత్తుకు పునాది'

**- పేద విద్యార్థులకు నేడు నోట్ పుస్తకాల పంపిణీ...**



**గుడ్లవల్లేరు: జూన్ 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)** 'చదంవే భవిష్యత్తుకు పునాది' అనే నినాదంతో మండలంలోని వడ్లమన్నాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వి క్యూబ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోటుబుక్స్ పంపిణీ కార్యక్రమం శనివారం ఉదయం నిర్వహించనున్నట్లు ఆ సంస్థ అధినేత పామర్తి వీర రాఘవులు శుక్రవారం విలేకరులకు తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ అధికారులు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు విచ్చేయనున్నారని ఆయన పేర్కొన్నారు.

# ప్రతి ఒక్కరి జీవితాల్లో యోగానందం..

● మన యోగా నేడు విశ్వవ్యాప్తమవుతోంది ● వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర దిశగా గొప్ప ముందడుగు

● ప్రభుత్వ ఉద్యోగుల థీమ్ యోగాకు విశేష స్పందన ● జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ





**విజయవాడ,జూన్ 19 (వార్తాప్రభ) :** ప్రతిఒక్కరి జీవితాల్లో సుసంపన్న ఆరోగ్యం, ఆనందాన్ని పెంపొందించడమే లక్ష్యంగా గౌరవ ముఖ్యమంత్రి దార్శనికతకు అనుగుణంగా రాష్ట్ర వ్యాప్తంగా పెద్దఎత్తున యోగా ప్రత్యేక కార్యక్రమాలు జరుగుతున్నాయని.. వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర దిశగా లక్ష్యాల సాధనకు ఇవి గొప్ప ముందడుగు, పునాది అని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. యోగాంధ్ర–2026లో భాగంగా విజయవాడ అర్బన్ పరిధిలోని బీఆర్‌టీఎస్ రోడ్డులో శుక్రవారం జిల్లా అధికార యంత్రాంగం, విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉద్యోగుల థీమ్ యోగా జరిగింది. ఈ కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ.. ఏపీ ఎన్‌జీజీవో రాష్ట్ర అధ్యక్షులు ఎ.విద్యాసాగర్, వివిధ శాఖల ఉద్యోగులతో కలిసి యోగాసనాలను అభ్యసించారు. 45 నిమిషాల సరళ యోగా ప్రోటోకాల్ ప్రకారం ఆసనాలు వేశారు. అనంతరం కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ అన్ని వర్గాల జీవితాల్లోనూ యోగాను భాగం చేసేందుకు నిత్య యోగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని.. జిల్లా వ్యాప్తంగా ఊరూవాడా ప్రత్యేక యోగా శిబిరాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఇందులో భాగంగా వివిధ శాఖల ఉద్యోగులతో కలిసి యోగాసనాలు అభ్యసించడం చాలా ఆనందంగా ఉందని పేర్కొన్నారు.

**యోగాచరణతో ఉద్యోగుల్లో కార్యదక్షత: ఎ.విద్యాసాగర్, ఏపీ ఎన్‌జీజీవో రాష్ట్ర అధ్యక్షులు**

ఏపీ ఎన్‌జీజీవో రాష్ట్ర అధ్యక్షులు ఎ.విద్యాసాగర్ మాట్లాడుతూ యోగా కేవలం శారీరక వ్యాయామం మాత్రమే కాకుండా మానసిక, భావోద్వేగ, ఆధ్యాత్మిక వికాసానికి దోహదపడే సమగ్ర జీవన విధానమని వివరించారు. మన యోగా నేడు విశ్వవ్యాప్తమవుతోందని.. వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర లక్ష్యాల సాధనకు ఆరోగ్యవంతమైన పౌర సమాజం కీలకమని, ఆ దిశగా యోగా ఒక గొప్ప సాధనమని పేర్కొన్నారు. ఉద్యోగులు నిత్యం యోగా సాధన చేయడం ద్వారా ఒత్తిడిని అధిగమించి, కార్యదక్ష తను పెంపొందించుకోవచ్చన్నారు. ఈ నెల 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా కోటి మందితో యోగా కార్యక్రమం నిర్వహణకు ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందని.. ఇందులోనూ ఉద్యోగులు పెద్దఎత్తున పాల్గొననున్నట్లు తెలిపారు. ఒక్క యోగానే కాకుండా సంక్షేమం, అభివృద్ధికి సంబంధించిన ప్రతి కార్యక్రమంలోనూ ఉద్యోగులు భాగస్వామ్యం కీలకంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఏపీ ఎన్‌జీజీవో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డీవీ రమణ, జిల్లా ప్రెసిడెంట్ డీఎస్ఎన్ రెడ్డి, కార్యదర్శి పి.రమేష్, సిటీ ప్రెసిడెంట్ సీవీఆర్ ప్రసాద్, కార్యదర్శి నజీరుద్దీన్, క్యాపిటల్ సిటీ ప్రెసిడెంట్ నాగభూషణం, జిల్లా ఆయుష్ అధికారి డా. వై.రత్నప్రియదర్శిని, డీఎంహెచ్‌వో డా. ఇందు మతి, యువజన సంక్షేమ అధికారి డా. కొల్లేటి రమేష్, డా. జె.సుమన్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల హక్కుల కోసం రాజీలేని పోరాటం చేస్తున్న ఏకైక నాయకుడు రాహుల్ గాంధీ-బొర్రా కిరణ్

● మైలవరంలో ఘనంగా రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలు

● సామాజిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణి





**మైలవరం,జూన్ 19 (వార్తాప్రభ) :** ప్రజల హక్కుల కోసం రాజీలేని పోరాటం చేస్తున్న ఏకైక నాయకుడు,అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (AICC) అగ్రనేత,లోకసభ లో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అని ఎన్టీఆర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొర్రా కిరణ్ అన్నారు.రాహుల్ గాంధీ పుట్టినరోజు సందర్భం గా బొర్రా కిరణ్ ఆధ్వర్యంలో శుక్రవారం మైలవరం పట్టణంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు.పట్టణంలోని బోసుబొమ్మ సెంటర్ లో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం కిరణ్ మాట్లాడుతూ ప్రధాని పదవినే సున్నితం గా తిరస్కరించిన నాయకుడు రాహుల్ గాంధీ అని కొనియాడారు.భారతదేశ రాజకీయాల్లో సరికొత్త మార్పు కోసం, ప్రజాస్వామ్య విలువల రక్షణ కోసం నిరంతరం శ్రమిస్తున్న ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు.ఆయన జన్మదిన వేడుకలను నేడు దేశవ్యాప్తంగా ఘనం గా నిర్వహిస్తున్నారని తెలియజేశారు.సమాజం లోని అణగారిన వర్గాల గొంతుకగా మారి, దేశ ప్రజల హృదయాల్లో జన నాయకుడిగా రాహుల్ గాంధీ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారని అన్నారు.కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు సాగిన వేల కిలోమీటర్ల చారిత్రాత్మక 'భారత్ జోడో యాత్ర' ద్వారా ప్రజల కష్టాలను స్వయంగా తెలుసుకుని, దేశంలో ప్రేమ మరియు ఐక్యత సందేశాన్ని చాటిచెప్పారని పేర్కొన్నారు. 2029 జరిగే సంగ్రామం లో ఈ ప్రజావ్యతిరేక చీణూ బీజేపీ కూటమి నీ ఓడించి రాహుల్ ఢిల్లీ గద్దె ను ఎక్కటం ఖాయం అన్న కిరణ్.దేశం కోసం ప్రాణత్యాగాలు చేసిన కుటుంబం నుంచి వచ్చిన రాహుల్ గాంధీ నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని,దేశ ప్రజలకు మరిన్ని సేవలందించా లని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు.అనంతరం మైలవరం పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో పార్టీ నాయకులతో కలిసి రోగు లకు పండ్లు,రొట్టెలు పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గోంది సురేష్,శీలం రామకృష్ణ,దోసపాటి గిరి కుమార్, పిట్టల నాగేశ్వరరావు,అన్నవరపు దుర్గారావు, మసనం సుధాకర్, పోతరాజు థామస్ పాల్ , చెరుకు ఆనందరావు,ఘోరే సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

# ఫోన్‌లోనే ఎరువుల బుకింగ్

–ఇక లైన్లలో నిలబడే పని లేదు – జేసీ అపూర్వ భరత్



**ప్రత్తిపాడు,జూన్ 19 (వార్తాప్రభ) :**ఎరువులు పంపిణీకి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన 'నేషనల్ ఫార్మర్ ఫెర్టిలైజర్' యాప్ వినియోగంపై జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ప్రత్తిపాడు మండలం, ఏలూరు రైతు సేవా కేంద్రాన్ని జేసి, రెవెన్యూ, వ్యవసాయ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక రైతులతో సమావేశమై ఎరువులు కొనుగోలుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన నేషనల్ ఫార్మర్ ఫెర్టిలైజర్' యాప్ వినియోగంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు మీ ఫోన్‌లోనే ఒక్క క్లిక్‌తో ఎరువులు పొందే సరికొత్త విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు. రైతు సోదరులు ఇకనుంచి ఎరువుల కోసం లైన్లలో నిలబడే పని లేదని వివరించారు. రైతులు ఎరువుల కోసం ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతోనే ఈ యాప్‌ను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. ఇకపై ఎరువుల కోసం తిరగాల్సిన పనిలేదని , యాప్‌లో బుక్ చేసుకుని, మీకు వచ్చిన క్యూఆర్ కోడ్ చూపించి నచ్చిన డీలర్ లేదా ఆర్ఎస్కే వద్ద ఎరువులు తీసుకోవచ్చని తెలిపారు. ఈ విధానం వల్ల రైతులకు సమయం ఆదా కావడమే కాకుండా, ఎరువులు ఎప్పుడు, ఎక్కడ అందుబాటులో ఉన్నాయో కూడా తెలుసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు తహసీల్దార్ సూర్యప్రభ, ఎడీఏ శ్రీనివాస్ ప్రతిపాడు మండల వ్యవసాయ అధికారి అమృత, మండల విస్తీర్ణ అధికారి అర్జున్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల నందు విద్య కిట్లను వెంటనే అందజేయాలి

**- ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్....**



**కంచికచర్ల,జూన్ 19 (వార్తాప్రభ) :** కంచికచర్ల మండల ప్రభుత్వ పాఠశాలలో పెండింగ్ లో ఉన్న టెక్స్ట్ బుక్స్, యూనిఫామ్ విద్యార్థులకు వెంటనే అందజేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు శుక్రవారం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నాయకులు షేక్.జాహిద మాట్లాడుతూ స్కూల్స్ రీఓపెనింగ్ చేసి వారం రోజులు అయినా కూడా నేటి వరకు ప్రభుత్వ పాఠశాలల విద్యను అభ్యసించే విద్యార్థిని విద్యార్థులకు పూర్తిస్థాయిలో విద్య కిట్లు అందజేయలేదన్నారు. నేటిప్రభుత్వం గొప్పలు చెప్తా ఉంది కానీ ఆచరణలో మచ్చు కైనా కనిపించట్లేదన్నారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్ లో ఉన్న విద్యా కిట్లు అందజేయాలని, కంచికచర్ల మండల పరిధిలో పనిచేస్తున్న పాఠశాలల నందు మౌలిక వసతులు వెంటనే కల్పించాలని, క్లాస్ రూమ్ సరిపోక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని, అలాగే కంచికచర్ల ఎన్టీఆర్ జూనియర్ కాలేజీ రోడ్డు ఏర్పాటు చేయాలన్నారు. గతంలో అనేకసార్లు ఆందోళన చేసినప్పటికీ కూడా సమస్య పరిష్కారానికి నోచుకోలేదన్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రభుత్వం స్పందించి సమస్యను పరిష్కరించాలనీ, అలాగే ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలో బుక్స్ పేరుతో వేలకు వేల రూపాయలను విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రుల వద్ద ముక్కు పిండి మరి వసూలు చేస్తున్నారని,వాటిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. లేని పక్షాన పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరిక చేస్తున్నా మన్నారు. విద్యాశాఖ అధికారులు నామమాత్ర తనిఖీలు నిర్వహించి వచ్చేస్తున్నారనీ, అంతే తప్ప పూర్తి స్థాయిలో తనిఖీలు నిర్వహించడం లేదన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాల వారికి ఆదాయం పెరగట్లేదు కానీ సంవత్సరం సంవత్సరానికి స్కూల్ ఫీజులు మాత్రం పెరుగుతు ఉందనీ, దీనిపై తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ప్రతి స్కూల్లో ఫీజు డిస్ప్లే బోర్డు ఏర్పాటు చేయాలనీ ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. అనంతరం డిప్యూటీ తాసిల్దార్ మానసకు ఎస్ఎఫ్ఐ నాయకులు వినతి పత్రం అందజేయడం జరిగినది.ఈ కార్యక్రమంలోఎస్ఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షుడు మాధవ గోపీ నాయక్, నాయకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీ తిరుపతమ్మ అమ్మ వారిని దర్శించుకున్న దేవాదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ

● ఆలయాలలో జరుగుతున్న సేవలను,భక్తుల సంతృప్తిని, సమస్యలను తెలుసుకున్న ప్రిన్సిపల్ సెక్రెటరీ





**పెనుగంచిప్రోలు, జూన్ 19 (వార్తాప్రభ) :** శ్రీ తిరుపతమ్మ అమ్మవారిని దేవాదాయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ హరి జవహర్ లాల్ దర్శించుకున్నారు.వారికి ఆలయ మర్యాదలతో డిప్యూటీ కమిషనర్ ఆలయ కార్యనిర్వాణాధికారి, బి. మహేష్ రెడ్డి, ఉత్సవ కమిటీ మాజీ చైర్మన్ చుంచు రమేష్ బాబు మరియు ఆలయ అధికారులు స్వాగతం పలికారు. ఆలయం లో నిత్యం జరిగే మహానీవేదన కార్యక్రమం 12.00 గంటలకు ప్రిన్సిపల్ సెక్రటరీ, దేవాదాయ శాఖ వారు తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం నకు విచ్చేసి దర్శనం చేసుకున్నారు. అనంతరం వారు ఆలయపరిసరాలు, సమీప ప్రాంతాల్లో జరుగుచున్న ఘటనలు ,కేసుల గురించి వివరాలు,ఆలయ ఆవరణలో భక్తుల వద్దకువెళ్లి లడ్డు ప్రసాదం, త్రాగునీరు పరిశీలన, ఆలయ పారిశుధ్య మహిళా కార్మికులు నుండి వివరాలు సేకరణ, కొట్టు ప్రాంతంలో పీచు అధికంగా ఉంటుందన్న కార్మికులు అమ్మ వారికి సమర్పించిన వస్త్రాలు దుకాణం వద్ద నిర్వాహక సిబ్బందికి సూచనలు, బోనాలు చెల్లించు సమయంలో సంబరం చేసే డబ్బులు మోగించే వారితో మాట్లాడారు. అదేవిధంగా భక్తులు మొక్కలు చెల్లించుకును చిన్నతీర్థం పెద్దతీర్థం ప్రాంతంలా విక్షణ, భక్తులు వేచిఉండు విశ్రాంతి భవనం, కేశ ఖండనశాల పరిశీలన డీసీ పరిధిలోని ఆలయాలు పరిశీలన చేస్తున్నట్లు దానిలో భాగంగానే ప్రథమంగా అమ్మవారి ఆలయంకు వచ్చినట్లు ప్రిన్సిపాల్ సెక్రటరీ వివరించారు. 10% మాత్రమే పరిశీలించినట్లు , ఆలయాల మాస్టర్ ప్లాన్ తయారు అవుతున్నట్లు భక్తులకు ఇతర సదుపాయాలు, సౌకర్యాలు మెరుగవుతాయి అన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యం-ఎమ్మెల్యే వనమాడి కొండబాబు



**కాకినాడ,జూన్ 19 (వార్తాప్రభ) :** ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పరిపాలన సాగిస్తుందని, నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ వారి సమస్యల సత్వర పరిష్కారం కొరకు కృషి చేయడం జరుగుతుందని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు.స్థానిక జగన్నాధపురం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు శుక్రవారం నిర్వహించిన ప్రజాదర్బార్‌లో వనమాడి కొండబాబు స్వయంగా అర్జీలు స్వీకరించి వాటి సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టారు.ఆయా సమస్యల పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ ఏ ఒక్క లబ్ధిదారుడు ప్రభుత్వ పథకాలకు దూరంగా ఉండకూడదని, వచ్చిన ప్రతి వినతిని క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేయడం జరుగుతుందని, ప్రజల సమస్యల పరిష్కారమే తన ప్రథమ ప్రాధాన్యతని, ప్రతి గడపకూ సంక్షేమ ఫలాలు చేరాలన్నదే తన లక్ష్యమని కొండబాబు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉచితంగా నోటు పుస్తకాలు పంపిణీ..



**కంచికచర్ల,జూన్ 19 (వార్తాప్రభ) :** ప్రతి విద్యార్థినీ, విద్యార్థి కష్టపడి విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అఖిల గ్రూప్ ఆఫ్ కంపెనీ డైరెక్టర్ కందుల చందు పేర్కొన్నారు. మంగళగిరి తాడేపల్లి కి చెందిన అఖిల గ్రూప్ ఆఫ్ కంపెనీ డైరెక్టర్ కందుల చందుకంచికచర్ల మండలం లోని ఎంపీపీ ఎస్ మెయిన్ గని ఆత్కూర్ పాఠశాలలో నందు నోటు పుస్తకాలు, పెన్నులు, పలకలు, ఆయా పాఠశాల నందు ఆయన చేతులతో శుక్రవారం విద్యార్థిని విద్యార్థులకుఉచితంగా పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా అఖిల గ్రూప్ ఆఫ్ కంపెనీ డైరెక్టర్ కందుల చందు మాట్లాడుతూ రాష్ట్ర ఐటీ విద్య శాఖ మంత్రి నారా లోకేష్ విద్య పట్ల మక్కువతో ప్రతి పేద విద్యార్థిని విద్యార్థులకు విద్యలో రాణించాలని రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో నందుఅనేక మౌలిక వసతులు కల్పించారని అన్నారు. అందుకు విద్యకు ప్రభుత్వ పాఠశాలల నందే విద్యను అభ్యసించి విద్యార్థిని విద్యార్థులుమొదటి ర్యాంకులు సంపాదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బాలాజీ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు టి వెంకట్ ఏడుకొండలు కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

# మాజీ డైరెక్టర్ కాకాని లక్ష్మి అనారోగ్యం మృతి



**పెనుగంచిప్రోలు, జూన్ 19 (వార్తాప్రభ) :** శ్రీ తిరుపతమ్మ అమ్మ వారి ఆలయ మాజీ పాలక మండలి డైరెక్టర్ కాకాని లక్ష్మి శుక్రవారం సాయంత్రం అనారోగ్యం తో మృతి చెందారు. వారి ఆత్మ కు శాంతి కలగాలని కోరుతూ రేపు శనివారం అంత్యక్రియల నిర్వహిస్తామనీ ఆమె కుమారుడు ఈనాడు విలేకరి అయిన కాకాని వెంకటేశ్వర రావు తెలిపారు.

# న్యాయ దివస్‌గా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

–రాజమండ్రిలో ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు



**రాజమండ్రి,జూన్ 19 (వార్తాప్రభ) :** దేశ ప్రతిపక్ష నాయకుడు సామాజిక న్యాయం ధర్మాన్ని ఎల్లప్పుడూ కాపాడుతూ దేశ ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం రాజమండ్రిలో సిడబ్ల్యుసి సభ్యులు గిడుగు రుద్ర రాజు తో కలిసి శౌంఠి నాగరాజు పీసీసీ బీసీ సెల్ అధ్యక్షులు కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందని ఆంధ్రప్రదేశ్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఓబీసీ డిపార్ట్మెంట్ రాష్ట్ర చైర్మన్ శౌంఠి నాగరాజు తెలిపారు. రాజమండ్రి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు బొడ్డు వెంకట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఓల్డ్ ఏజ్ హోమ్‌లో కేక్ కట్ చేసి వృద్ధులకు దుప్పట్లు పండ్లు మరియు భోజనాలను పంపిణీ చేసి రాహుల్ కి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా శౌంఠి నాగరాజు మాట్లాడుతూ దేశ ప్రజల హక్కులు రాజ్యాంగ విలువలు సామాజిక న్యాయం కోసం నిరంతరం పోరాటం చేస్తున్న నాయకుడు రాహుల్ గాంధీ నని అన్నారు. బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు విద్యార్థులు మరియు యువత భవిష్యత్తు కోసం అంకితభావంతో పనిచేస్తూ దేశాన్ని అభివృద్ధి మార్గంలో నడిపించాలనే సంకల్పంతో శ్రమిస్తున్న గొప్ప నాయకుడు రాహుల్ గాంధీఅని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో దేశ ప్రజలు రాహుల్ గాంధీ కి పట్టం కట్టి ప్రధానమంత్రి స్థాయికి చేర్చుతారనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. ప్రస్తుతం దేశంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కుట్రలు, కుతంత్రాలతో దేశాన్ని సర్వనాశనం చేసే విధానాలను అవలంబిస్తోందని, ముఖ్యంగా యువత భవిష్యత్తును దెబ్బతీసే నిర్ణయాలు తీసుకుంటోందని విమర్శించారు. అలాంటి ప్రజా వ్యతిరేక విధానాలపై రాహుల్ గాంధీ నిరంతరం పోరాడుతున్నారని అన్నారు. ఆయన జన్మదినాన్ని "న్యాయ దివస్"గా జరుపుకోవడం ఎంతో ఆనందదాయకమని, దేశంలో సామాజిక న్యాయం, సమానత్వం రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా శౌంఠి నాగరాజు పిలుపునిచ్చారు.

# అంతర్జాతీయ యోగ దినోత్సవం వేడుకగా చేద్దాం - యం.డి.ఓ స్వర్ణ లత



**గన్నవరం , జూన్ 19 (వార్తాప్రభ) :** అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని వేడుకగా చేద్దామని గన్నవరం యం.పి.డి.ఓ స్వర్ణ లత అన్నారు. ఈ నెల 21 వ తేదీన దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న 12 వ అంతర్జాతీయ యోగ దినోత్సవం పురస్కరించుకుని అనుబందం గా నియోజక కేంద్రంమైన గన్నవరం బాలికల ఉన్నత పాఠశాల లో యోగాంధ్ర నిర్వహించాలని నిర్ణయించినట్లు స్వర్ణ లత తెలిపారు. 21 వ తేదీ ఉదయం 7 గంటలకు ప్రారంభం కానున్న యోగ కార్యక్రమంలో గన్నవరం పట్టణంలో ఉన్న గన్నవరం, బాలుర, బాలికల దావాజీగూడెం పాఠశాలలకు చెందిన విద్యార్థులతో కేసరపల్లి విద్యార్థులతో యోగాసనాల ప్రదర్శన ఏర్పాటు చేస్తున్నట్టు ఆమె తెలిపారు.అలాగే యోగాంధ్ర అన్ని పాఠశాలల లో తప్పనిసరిగా ఉదయం 7 గంటలకు నిర్వహించాలని పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులకు గుడివాడ డి వై ఈ ఓ కొండా రవి కుమార్ సూచించారు. ఈ కార్యక్రమం లో గన్నవరం మండల విద్యా శాఖధికారిణి ఆర్. కమల, గన్నవరం బాలికలు, భాలురు, దావాజీగూడెం ఉన్నత పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులు పార్వతి, సునీల, మహతి, గన్నవరం నియోజకవర్గ క్రీడా సమన్వయ కర్త ధనియాల నాగరాజు, సీనియర్ వ్యాయామ విద్య ఉపాధ్యాయులు సి.హెచ్ చంద్ర శేఖర్, వ్యాయమ ఉపాధ్యాయులు కే గీత, కే టాన్యా గిరి, యన్.శ్రీదేవి, కే విజయ కుమారి,తదితరులు హాజరైనారు.

# శ్రీ వేంకటేశ్వరుని దర్శనానికి భక్తులకు ముమ్మర ఏర్పాట్లు...



**గుడ్లవల్లేరు,జూన్ 19 (వార్తాప్రభ) :** మండలంలోని డోకిపర్రు మహాక్షేత్రంలోని భూ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో స్వామివారిని శనివారం దర్శించుకోనున్న భక్తకోటికి శుక్రవారం ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు. మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్(మెయిల్) అధినేత, దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్తలు పురిటిపాటి వేంకట కష్ణారెడ్డి, సుధారెడ్డి ఆధ్వర్యంలో స్వామివారికి జరిగే ప్రత్యేక పూజలు, విశేషాభిషాకాలతో పాటు బేడీ ఆంజనేయ స్వామివారి వార్షికోత్సవాలను నిర్వహించేందుకు ఆలయ నిర్వాహకులు కె.బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ దంపతులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. అలాగే వేలాది భక్తులు విచ్చేస్తున్న ఈ ఆలయంలో ఎండలో భక్తులెవరూ ఎలాంటి ఇబ్బందులు పడకుండా ఉండేందుకు చలువ పందిళ్లతో పాటు మంచినీరు, అన్నసమారాధన ఏర్పాట్లను బాపిరెడ్డి, భాస్కరమ్మ దంపతులు పర్యవేక్షిస్తున్నారు.

# చిన గొల్లపాలెం లో విద్యార్థులకు యోగా శిక్షణ ఇస్తున్న కొప్పినీడి



**కృత్తివెన్ను,జూన్ 19 (వార్తాప్రభ) :** చిన గొల్లపాలెం లోని మైనవానిలంక ప్రాథమిక పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయుడు సి హెచ్ మునియ్య ఆహ్వానం మేరకు శుక్రవారం రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కొప్పినీడి సూర్య ప్రకాష్ పాఠశాల లోని విద్యార్థులకు యోగా శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగా ద్వారా విద్యార్థులలో జ్ఞాపక శక్తి వి పెరుగుతుందని,రోగనిరోధకశక్తి పెరుగుతుందని ప్రశాంతత కలుగుతుందని, విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటారని చదువుపై శ్రద్ధ పెరుగుతుందని శరీరం దృఢంగా తయారవుతుందని సూర్య ప్రకాష్ అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సిహెచ్ మునియ్య సత్యనారాయణ, మన్సూర్ లక్ష్మీపార్వతి లక్ష్మీ సంపూర్ణ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## నాగారం డివిజన్‌లో ఘనంగా లోక్‌సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**కీసర, నాగారం, జూన్ 19:(వార్తా ప్రభ)**నాగారం డివిజన్‌లో లోక్‌సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. నాగారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద కేక్ కటింగ్ కార్యక్రమంతో పాటు జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై రాహుల్ గాంధీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తల ఉత్సాహభరితమైన పాల్గొనికతో కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఈ సందర్భంగా పార్టీ బలోపేతం కోసం ఐక్యంగా పనిచేయాలని నాయకులు పిలుపునిచ్చారు.

## "స్పెషల్"గా రాహుల్ గాంధీ బర్త్‌డే సెలబ్రేషన్స్!!

**కాంగ్రెస్ నేతల సందడి.. ప్రజలకు మిఠాయిల పంపిణీ**
**యువతకు ఆదర్శం రాహుల్ గాంధీ**
**రామగుండం మేయర్ మహంకాళి స్వామి**



**పెద్దపల్లి/గోదావరిఖని: జూన్ 19 (వార్తాప్రభ ప్రతినిధి)**భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు నగరంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై రాహుల్ గాంధీకి శుభాకాంక్షలు తెలిపారు. జన్మదిన వేడుకల్లో భాగంగా శుక్రవారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో నాయకులు కేక్ కట్ చేసి, అక్కడికి వచ్చిన వారందరికీ మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రామగుండం మేయర్ మహంకాళి స్వామి రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశానికి రాహుల్ గాంధీ చేస్తున్న సేవలను కొనియాడారు. "రాహుల్ గాంధీ యువతకు ఆదర్శప్రాయులు. దేశాభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి ఆయన నిరంతరం కృషి చేస్తున్నారు. ఆయన ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుకుంటున్నాను" అని మేయర్ మహంకాళి స్వామి అన్నారు. ఈ వేడుకల్లో బొంతల రాజేష్, తిప్పారపు శ్రీనివాస్, గట్ల రమేష్ తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. రాహుల్ గాంధీ దీర్ఘాయుష్షుతో ఉండాలని, దేశానికి మరింత సేవ చేయాలని ఆకాంక్షిస్తూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమం పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపింది.

## వాహనాదారులకు ఇబ్బంది కలగకుండా ట్రాఫిక్ మళ్లింపు చర్యలు

**లోతు వాగు రైల్వే ఓవర్ బ్రిడ్జి మరమత్తు పనులను పరిశీలించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూన్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఇల్లందు క్రాస్ రోడ్ నుండి బొమ్మనపల్లి క్రాస్ రోడ్ మధ్యన గల లోతు వాగు గ్రామం వద్ద జాతీయ రహదారి (చీఎ –930గ్రా) పైన గల బ్రిడ్జ మరమ్మత్తు పనుల నేపథ్యంలో శుక్రవారం నాడు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఇల్లందు క్రాస్ రోడ్, బొమ్మనపల్లి క్రాస్ రోడ్, లోతు వాగు బ్రిడ్జి దగ్గర ట్రాఫిక్ మళ్లింపు ఏర్పాట్లను నిశితంగా తనిఖీ చేసి అధికారులకు పలు సూచనలు చేశారు. ట్రాఫిక్ మళ్లింపు వల్ల స్థానిక ప్రజలకు, ప్రయాణికులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా చర్యలు తీసుకోవాలని, మళ్లింపు పాయింట్ల వద్ద స్పష్టమైన సూచిక బోర్డులతో పాటు, బారికేడ్లను ఏర్పాటు చేయాలని సూచించారు. రాత్రి సమయాలలో రిఫ్లెక్టివ్ జాకెట్స్ ధరించి ట్రాఫిక్ మళ్లింపు చేయాలని సూచించారు. పనులను వేగంగా పూర్తి అయ్యేలా చూస్తూనే, ట్రాఫిక్ జామ్ కాకుండా స్థానిక ప్రజలకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా పోలీస్ సిబ్బంది నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. మరమ్మత్తులు పూర్తి అయ్యేంతవరకు అధికారులు అందరు సమన్వయంతో పనిచేస్తూ త్వరితగతిన పనులు పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పి ఆదినారాయణ, చుంచుపల్లి సిఐ వెంకటేశ్వర్లు, ట్రాఫిక్ ఎస్ఐ ప్రవీణ్, లక్ష్మీదేవిపల్లి ఎస్సై అఖిల, రైల్వే అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా "రాహుల్ గాంధీ" జన్మ దిన వేడుక







**శేరిలింగంపల్లి,జూన్ 19 (వార్తాప్ర భ):** అఖిల భారత కాంగ్రెస్ అగ్రనేత,లోక్‌సభ ప్రధాన ప్రతిపక్ష నాయకుడు, భారత్ జోడో యాత్ర ప్రథమ యాత్రికుడు రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరిం చుకుని విద్యార్థి కాంగ్రెస్,యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. కొండాపూర్‌లోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్‌తో కలిసి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు అనిల్ కుమార్ యాదవ్ రోగులకు పండ్లు పంపిణీ చేశారు.యువజన విభాగం మాజీ అధ్యక్షుడు సౌందర్య రాజన్, ఎన్ఎస్‌యూఐ చందానగర్ డివిజన్ అధ్యక్షుడు మౌళి ఆధ్వర్యంలో జరిగిన.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త రఘునందన్ రెడ్డి, టీపీసీసీ కార్యదర్శి సామల్ కార్తీక్, సీనియర్ డివిజన్ కార్యదర్శి ఎండి అజామ్, ఐవైసీ డివిజన్ అధ్యక్షుడు కోడిచర్ల మహేందర్, ఎండి ఇమ్రాన్, నాగరాజ్, విజయ్, ఆకాష్, రోహిత్ గౌడ్, లావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి బాటలో బీజేపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు!!

**● శ్రీరాంపూర్ గనుల సందర్శనకు నేతల బృందం ● కందుల సంధ్యారాణి ఆధ్వర్యంలో లీడర్లకు ఘన స్వాగతం ● గని కార్మికుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందడుగు**





**పెద్దపల్లి/గోదావరిఖని: జూన్ 19 (వార్తాప్రభ ప్రతినిధి)**గోదావరిఖని నడిబొడ్డున బీజేపీ శ్రేణుల నినాదాల హోరు, కార్యకర్తల కోలాహలం మధ్య శ్రీరాంపూర్ సింగరేణి గనుల సందర్శనకు బయల్దేరిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల బృందానికి శుక్రవారం బస్టాండ్ ప్రాంగణంలో ఊహించని రీతిలో అత్యంత ఘనంగా, అపూర్వ స్వాగతం లభించింది. రాష్ట్ర ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షురాలు కందుల సంధ్యారాణి స్వయంగా ముందడుగు వేసి ప్రజాప్రతినిధులను శాలువాలతో సత్కరిస్తూ, పుష్పగుచ్ఛాలు అందించి సాదరంగా ఆహ్వానించిన ఈ కార్యక్రమానికి పార్టీ శ్రేణులతో పాటు స్థానిక ప్రజలు సైతం భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఇదే వేదికపై భారతీయ మజ్దూర్ సంఘ్ (బీఎంఎస్) ప్రతినిధులు కందుల సంధ్యారాణి నేతృత్వంలో సింగరేణి గని కార్మికుల దశాబ్దాల నాటి వేదనను, వారి న్యాయమైన డిమాండ్లను ప్రతిబింబించేలా ఒక సమగ్ర వినతిపత్రాన్ని నేతలకు సమర్పించారు. ఆ పత్రంలో కేవలం సమస్యలను ప్రస్తావించడమే కాకుండా, భూగర్భ గనుల్లో ప్రాణాలకు తెగించి పనిచేసే కార్మికుల భద్రత, పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాల పెంపు, అత్యాధునిక వైద్య సౌకర్యాల కల్పన, పదవీ విరమణ ప్రయోజనాలతో పాటు ఉద్యోగ భద్రత వంటి అత్యంత కీలకమైన ఐదు అంశాలను వివరించారు. స్పందించిన బీజేపీ ప్రజాప్రతినిధులు తాము కేవలం మొక్కుబడి పర్యటన కోసం కాకుండా, శ్రీరాంపూర్ ఓపెన్‌కాస్ట్ మరియు అండర్‌గ్రౌండ్ గనుల్లోని వాస్తవ పరిస్థితులను, మైనింగ్ రంగంలో కార్మికులు ఎదుర్కొంటున్న ప్రత్యక్ష సవాళ్లను క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకే వెళ్తున్నామని స్పష్టం చేశారు. నల్లబంగారం వెలికితీసే కార్మికుల కష్టాలను, వారి ఇబ్బందులను లోతుగా అధ్యయనం చేసి, వాటి శాశ్వత పరిష్కారం కోసం అసెంబ్లీ వేదికగా, ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లి గట్టిగా పోరాడుతామని ఈ సందర్భంగా వారు హామీ ఇచ్చారు. నేతల హామీతో సింగరేణి ప్రాంతంలో కొత్త ఆశలు చిగురించగా, ఈ కీలక పర్యటన కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు, వారి చిరకాల సమస్యల పరిష్కారానికి ఒక బలమైన ముందడుగు అవుతుందని కార్మిక సంఘాల నాయకులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ స్వాగత కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఊరగొండ అపర్ణ మాజీ మండల అధ్యక్షులు కోడూరు రమేష్,జక్కన బాలు,ఎల్తూరి సరిత,బూడిద హర్ష,బండారి శ్యాం పటేల్,అంకరి భరత్,రాజ్ కుమార్ చారి,బియ్యాల మహేందర్ వకుళాభరణం వేణు ,కొట్టే ప్రవీణ్, మీస వికాస్, సిలారపు కళ్యాణ్,గుండబోయిన పృధ్వి,చింత అంజి, శ్రీనివాస్, అరవింద్ ,తోట రవి,సింగారం శ్రీకాంత్,రేకుర్తి సందీప్,వంశీ, రేకుర్తి సందీప్,ఏరుకొండ తిరుపతి,వంశీ తదితరులు పాల్గొన్నారు.

## రాజగృహాలో పుట్టింటి పండగ!!

**● ఆడబిడ్డలకు అన్న ప్రేమ కానుక ● అధికారం దిగినా ఆత్మీయత దిగలేదు ● ఒకే పంక్తి, ఒకే కుటుంబం ● చీరే కాదు, చిరునవ్వుల సారే ● పుట్ట మధు, శైలజ దంపతుల ఆతిథ్యానికి ఆడబిడ్డల కళ్లల్లో ఆనందబాష్పాలు**





**పెద్దపల్లి/గోదావరిఖని: జూన్ 19 (వార్తాప్రభ ప్రతినిధి)**మంథని నియోజకవర్గం మళ్లీ ఒకసారి మానవీయతకు నిలువెత్తు సాక్ష్యంగా నిలిచింది. మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్, మాజీ చైర్మన్ శైలజ దంపతుల నివాసం 'రాజగృహ' శుక్రవారం నాడు అచ్చం అమ్మగారింటిలా మారిపోయింది. మహాముత్తారం మండలం మీనాజిపేట నుండి తరలివచ్చిన పలువురు ఆడబిడ్డలకు పుట్ట దంపతులు ఎదురెళ్లి మరీ ఆహ్వానం పలికారు. అధికారం దిగిపోయినా, ఆత్మీయత మాత్రం అలాగే ఉందని నిరూపించిన క్షణాలవి.

**ఒకే పంక్తి, ఒకే మనసు** ప్రోటోకాల్‌లు, హోదాలు పక్కనపెట్టి శైలజ స్వయంగా వడ్డన చేశారు. పప్పు, పులుసు, పచ్చడి, పాయసం -- ప్రతి ముద్దలోనూ అమ్మ ప్రేమను నింపినట్టుగా సహపంక్తి భోజనం సాగింది. కబుర్ల మధ్య యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న మధూకర్ దంపతులు, "మీరు మా ఇంటి ఆడపిల్లలు" అనే భరోసా ఇచ్చారు.

**పుట్టింటి కానుక** భోజనం అయ్యాక ప్రతి ఒక్కరికీ 'పుట్టింటి చీరే సారె' అందించారు. కొత్త చీర చేతిలో పడగానే చాలామంది కళ్లు చెమ్మగిల్లాయి. "పుట్టింటికి వచ్చినట్టే ఉంది. ఇంత ప్రేమ పంచిన మిమ్మల్ని జీవితంలో మర్చిపోం" అంటూ మహిళలు తమ సంతోషాన్ని పంచుకున్నారు.

**రాజకీయానికి అతీతమైన బంధం** నిత్యం పేదల బతుకుల కోసం తపించే పుట్ట మధూకర్‌కు ఈ ఆత్మీయత కొత్త కాదు. కానీ అధికారం లేకపోయినా 'రాజగృహ' తలుపులు ఎప్పుడూ ప్రజల కోసం తెరిచే ఉంటాయని మరోసారి చాటిచెప్పారు. ఎమ్మెల్యేగా ఉన్నా, మాజీగా ఉన్నా - ప్రజల గుండెల్లో స్థానం సంపాదించుకోవడమే అసలైన రాజకీయం అని ఈ దృశ్యం చెబుతోంది. 'పుట్టింటి ఆత్మీయత'కు బ్రాండ్ అంబాసిడర్‌లా నిలిచిన పుట్ట దంపతుల ఈ చొరవ, నేటి రాజకీయాలకు ఒక మోడర్న్ ఎమోషనల్ బ్లూప్రింట్.

## జవహర్ నగర్ లో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు




**జవహర్ నగర్, జూన్ 19:(వార్తా ప్రభ)**కీసర సర్కిల్ జవహర్ నగర్ లో లోక్ సభ ప్రతిపక్ష నాయకుడురాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరిగాయి. కేక్ కట్ చేసి రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్లేపల్లి సదానంద్, మాజీ మేయర్ శాంతి కోటేష్ గౌడ్, మాజీ సర్పంచ్ శంకరగౌడ్, కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు బల్లి శ్రీనివాస్, మరియు కుతాడి సాయి, జమాల్ పూర్ నవీన్, మనోదర్ రెడ్డి, కృష్ణ గౌడ్, వెంకటేష్ గౌడ్, సుబ్రహ్మణ్యం, కాయిత రాజు, గజ్వెల్ శంకర్, అబ్బాగోని రాజు, అనంతలక్ష్మి, రజిత, సరిత, గండి సునీత, సుగుణ, జోగి సునీత, లత, పొలాస కిరణ్, బాలకృష్ణ, దుర్గేష్, రమేశచారీ, గడ్డం శ్రీను, దయాకర్ చారీ, శామ్యూల్, సాయి, విజయ్, శ్రీదేవి, మల్లేష్, గౌతమి తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వార్తా ప్రభ
# హైదరాబాద్

## రాహుల్ గాంధీ యువతకు స్ఫూర్తిదాయకులు

**సేవా తత్పరులు మిరియాల ప్రీతం ఆధ్వర్యంలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మ దిన వేడుకలు**





**శేరిలింగంపల్లి,జూన్ 19 (వార్తాప్రభ):**కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని కొండాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు.మిరియాల ప్రీతమ్ ఆధ్వర్యంలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న 120 మంది రోగులకు పండ్లు,ఆహార పదార్థాలు పంపిణీ చేశారు.రోగుల ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి డాక్టర్ చంద్రకృష్ణను శాలువాతో సన్మానించి అభినందించారు.ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో వైద్య సిబ్బంది చేస్తున్న కృషి అభినందనీయమని మిరియాల ప్రీతమ్ అన్నారు.రాహుల్ గాంధీ యువతకు, సామాన్య ప్రజలకు స్ఫూర్తిదాయక నాయకుడని పేర్కొన్న ఆయన, సమాజ సేవే లక్ష్యంగా చేపడుతున్న కార్యక్రమాలు ఆదర్శప్రాయమని చెప్పారు.ఈ కార్యక్రమంలో పరదేశి నాయుడు, విష్ణుమూర్తి, శ్రీను,చలం,కృష్ణమూర్తి,రామాంజనేయులు, త్రిలోచ తదితరులు పాల్గొన్నారు.పార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

### మేడ్చల్ జిల్లా కలెక్టర్ కు గబ్బిలాల పేట ప్రభుత్వ పాఠశాల పోరాట కమిటీ జేఏసీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు.



**జవహర్ నగర్, జూన్ 19:(వార్తా ప్రభ)**గబ్బిలాల పేట ప్రభుత్వ పాఠశాల పోరాట కమిటీ జేఏసీ ఆధ్వర్యంలో మేడ్చల్ జిల్లా కలెక్టర్ కు ఆరువేల మంది ప్రజల సంతకాలను సేకరించి ఇవ్వడం జరిగింది.కలెక్టర్ సానుకూలంగా స్పందించి గతంలో కేటాయించిన స్థలం కేసులో ఉందన్నారు. దానికి కౌంటర్ ఆపిడవిట్ చేస్తామని దానికోసం ప్రత్యేకంగా శ్రద్ధ చూపిస్తామని పాఠశాల స్థలం కోసం మేము ప్రయత్నిస్తామని అన్నారు.గబ్బిలాలపేట ప్రభుత్వ పాఠశాల పోరాట కమిటీ జేఏసీ ఆధ్వర్యంలో కలెక్టర్ కు ఆరువేల మంది ప్రజల సంతకాల సేకరణ,మానవహారం ఫొటోస్ తో పాటు మెమోరాండం ఇవ్వడం జరిగింది.వెంటనే స్పందించి కొంతమంది పిల్లలకు ఆధార్ కార్డ్,డేటబర్త్ సర్టిఫికెట్ లేనందున వాటిగురించి నేను శ్రద్ధ తీసుకుంటానని గబ్బిలాల పేట ప్రభుత్వ పాఠశాలలో ఉన్న కొంతమంది పిల్లలకు బుక్స్,యూనిఫామ్స్,ఫుడ్ విషయంలో తప్పకుండా ప్రభుత్వం దృష్టికి తీసుకెల్తానానిహామీ ఇవ్వడం జరిగింది.అనంతరం జేఏసీ నాయకులు తోటపల్లి శంకర్ జేఏసీ కన్వీనర్,ఏ నరసింహ గౌడ్ కో కన్వీనర్,ఉమా మహేష్ సిపిఐ జిల్లా కార్యదర్శి,షేక్ షావలి ఐ ఎఫ్ టి యు,కొండలు ముదిరాజ్ బి ఆర్ ఎస్,వి ప్రవీణ్ టి యు సి ఐ,శ్యాం పి.డి.ఎస్.యు,అల్లూరి సావిత్రి చైతన్య మహిళా సంఘం,జయసుధ పి ఓ డబ్ల్యు,వి స్వరూప నాయక్ గిరిజన తెలంగాణ సమైక్య,మంజుల క్రై సంస్థ,ఎం రాధేశ్యామ్ తెలంగాణ పౌర స్పందన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,సూర వెంకటయ్య గిరిప్రసాద్ నగర్ జేఏసీ కమిటీ,సునీల్ క్రై సంస్థ,రషీద్ దక్షిణ భారతదేశ రాజకీయ సమాఖ్య వీరు మీడియాతో మాట్లాడుతూ..గబ్బిలాల పేట ప్రభుత్వ పాఠశాల సాధన కమిటీ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ అదేవిధంగా మానవహారం కార్యక్రమం నిర్వహించమని,ఇంతకుముందు కూడా ప్రభుత్వ పాఠశాల కోసం కలెక్టర్ గారికి మెమోరండం ఇవ్వడం జరిగిందని అన్నారు.అదేవిధంగా విద్య అనేది మానవ జీవితంలో అత్యంత ముఖ్యమైన అంశం వ్యక్తిత్వం అభివృద్ధి చేసుకోవడం ఆలోచన విధానాన్ని మార్చుకోవడం సమాజానికి ఉపయోగపడే నైపుణ్యాలు సంపాదించడం అన్ని సమస్యలు పేదరికం అనారోగ్యం అసమానతలు పరిష్కారానికి విద్య పునాది అని అన్నారు.

## విట్ అమరావతిలో ఫ్రీ సీటు సాధించిన గవర్నమెంట్ ఇంటర్ విద్యార్థిని



**నూజివీడు, జూన్ 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)**నూజివీడు పట్టణంలోని శ్రీ మడుపల్లి తాతయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని పివి నాగలక్ష్మి విట్ అమరావతిలో ఫ్రీ సీట్ సాధించిందని ప్రిన్సిపల్ డాక్టర్ పాతూరి తేజేంద్ర శుక్రవారం సాయంత్రం తెలిపారు. ప్రిన్సిపల్ తేజేంద్ర మాట్లాడుతూ ఎంపీసీ లో 986 మార్కులతో టాపర్ గా నిలిచిన నాగలక్ష్మి స్టార్ ప్రోగ్రాంలో ఫ్రీ సీట్ పొందినట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని నాగలక్ష్మి ని అభినందించి ఘనంగా సన్మానించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదవడం వలన మాత్రమే ఇలాంటి అరుదైన అవకాశం లభిస్తుందని ప్రిన్సిపల్ తేజేంద్ర స్పష్టం చేశారు. ప్రభుత్వ విద్యాసంస్థలలో చదువుకోవడం వలన పేద విద్యార్థులకు ఎన్నో గొప్ప అవకాశాలు ఉంటాయని, విద్య పట్ల శ్రద్ధ శక్తులు చూపడం వలన వాటన్నింటినీ అందిపుచ్చుకునే అద్భుతమైన అవకాశం ఉంటుందని వివరించారు. నాగలక్ష్మి అత్యున్నత శిఖరాలు అధిరోహించాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు స్వర్ణలత, దుర్గాప్రసాద్, సుందర రావు, శ్రీనివాసరావు, గణేష్, శ్యామసుందర్రావు, ఇతర అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.